S.Ch.V.P.M.R.Govt Degree College
Ganapavaram Eluru District, A.P. 534198 &
DRG Govt. Degree College
Tadepalligudem West Godavari Dt,AP PIN-534166

# తొలకరి

## ప్రత్యేక కవుల సంచిక



Dr.Sarvepalli Radhakrishnan (5 Sep 1888- 17 April 1975)

# E-magazine

## Department of Telugu

## August– 2022

# Cheif Editors

**Dr.M.Syam Bab**

**Sri.P.Madhuraju**

# Editors

**Dr.G.Venkata Ramana**

**Dr.S.Goplaiah**

# Sub Editors

**Peethala Sathya**

**Alekhya**

**Sumathi**

**Angel**

**Kirla Pallavi**

**Kakanjali**

**SharonKeerthana**

**Dayamani**

**Jyothi**

**Maheswari**

**Renuka**

**Hemalatha**

**Vijaya Jyothi**

**KanaKanjali**

**Jyotshnasri**

**Siri**

**Harika**

# సంపాదకీయం

సెప్టెంబర్ నెలలో చాలా మంది గొప్ప గొప్ప వ్యక్తుల పుట్టిన రోజులు ఉన్నాయి. ఈ సంచికలో వారిని గురించిన ప్రాథమిక సమాచారాన్ని ,వారి కృషిని తెలిపే వ్యాసాలను తీసుకురావాలని అనుకున్నాము.

భారత స్వతంత్ర్య సమరయోధుడు బ్రిటీష్ వారి గుండెల్లో భగ్గుమని మండి యావత్ భారత్ సమాజాన్ని,అందులోనూ ముఖ్యంగా యువతను తన మాటల తుటాలతో జ్వలించిన భగత్ సింగ్ ,

భారత మాజీ రాష్ట్ర పతి డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ గారు,

తెలుగు సాహిత్యాన్ని తన రామాయణ కల్పవృక్షముతో జ్ఞాన పీఠ జ్యోతిని వెలిగించి,వేయిపడగాల్ని సృష్టించి ,విష్ణుశర్మకు ఇంగ్లిష్ చదువుల్ని నేర్పించిన విశ్వనాథ సత్యనారాయణవారు,

తాపీగా 'పెళ్లి దాని పుట్టు పూర్వోత్తరాలు' అనే పుస్తకం ద్వారా తెలుగువారికి పెళ్లి అనుభవాల్ని నేర్పించిన తాతాజీ తాపీ ధర్మారావుగారు ,

'మా నాన్న నాకు 'ఎందుకు' అనే ప్రశ్న నేర్పించాడ'ని చెబుతూ,ప్రశ్నించడం రాకపోతే ఏమి నేర్చుకోలేమనీ, ,సాధించనూలేమని మనల్ని తన రచనలతో కార్యోన్ముఖుల్ని చేసిన త్రిపురనేని గోపిచంద్,

గణపతి నవల (సాహిత్యంతో కొంత పరిచయమున్నా 'గణపతి' అనే నవల తెలియనివారుండరు) ద్వారా ప్రపంచంలో అంధ్రు డెక్కడున్నా పగలబడి నవ్వుకునేట్లు నవ్వుల్ని పూయించిన చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు,

ఎక్కడ ఏమి జరిగినా ,ఎలక్షన్ల ముందు ముందుగా తగలబడేది గుడిసెలే కదాయనీ , అసలు కాలిపోయే లక్షణం గుడిసెలకు కాక మరి దేనికుంటుందని వాపోతూ 'గుడిసెలు కాలిపోతున్నాయ్'అనే రచనా ద్వారా సమాజాన్ని మేల్కొల్పిన డా. బోయి భీమన్న గారు,

సంఘ సంస్కరణ, భాష సంస్కరణ , వ్యవహారిక భాష వికాసం కోసం, పాతకొత్తల మేలుకలయికతో ముత్యాలసరాల్ని కూర్చి, తెలుగు సాహిత్యాన్ని ఒక కొత్త మార్గంలో నడిపించిన మహానుభావుడు ,దేశమంటే మట్టి కాదు మనిశాని,మనిషిని ప్రేమించాలని ప్రేమను నేర్పిన గురజాడ వెంకట అప్పారావు పంతులు గారు ,

'విశ్వనరుడను నేను' అని విశ్వ మానవప్రేమను సమాజానికి నేర్పిన మహా మనిషి, పాపాయి పద్యాల్లో శిశువు యొక్క లేత బుగ్గల బోసినవ్వుల్ని పూయించిన మధుర కవి భావుకులు, ఒక్క శ్మశాన వాటికలోని పద్యాల్లో మానవ జీవిత వైభవాన్నంతటిని భస్మ సింహాసనంపై కూచోబెట్టి కళ్ళు తెరిపించిన దార్శనికుడు, గబిగాన్ని గూడులాగా చిక్కగా కవిత్వాన్ని కూర్చి, గబ్బిలముతో శివునికి సందేశాన్నందించిన మహర్షి పద్మశ్రీ గుర్రం జాషువా గారు,

తెలుగు సాహిత్యంలో ఒక వేకువ వెలుగు చుక్క ,స్త్రీ స్వేచ్ఛను,ఆర్థిక స్వాతంత్రాన్ని గురించి తన రచనల ద్వారా తెలిపిన చైతన్యశీలి రంగనాయకమ్మ గారు ,

సంప్రదాయ కవిత్వ పోకడలతో బాధ్యత లోపించి కవిత్వం వస్తున్న రోజుల్లో 'మేము దిగంబర కవులం' అని,ఈ సమాజానికి శస్త్ర చికిత్స చేయడానికొచ్చామని దూసుకొచ్చిన దిగంబర కవుల్లో ఒక్కరైన మహస్వప్నగారు ....

ఇలా మహనీయుల ,మహానుభావుల,మహాకవుల జయంతి ని పురస్కరించుకుని వారిని ఈ సంచికలో తీసుక రావడం జరిగింది .

ప్రముఖ కవుల కవితల్ని ,విద్యార్థుల కవితల్ని ,సాహిత్య వ్యాసాల్ని ,విద్యార్థులు తాము సొంతంగా రాసిన వారి ఆత్మకథల్ని కూడా ఇందులో తీసుకురావడం జరిగింది.

– ఇట్లు సంపాదక వర్గం

# విషయ సూచిక


| | |
|---|---|
| కవరు పేజీ | 1 |
| ఎడిటోరియల్ బోర్డు | 2 |
| విషయ సూచిక | 3 |
| సంపాదకీయం | 4 |
| శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు గారి ఔదార్యం | |
| శ్రీ.పి.మధురాజు ప్రిన్సిపల్ I/C S.Ch.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,ఏలూరు జిల్లా, AP | 5 |
| మనిషిని తయారు చేసే కవిత్వం–డా.పెళ్ళూరు సునీల్ | 7 |
| నాగరికత– డాక్టర్ సుంకర గోపాల్ | 8 |
| వీలునామా– సాంబమూర్తి లండ | 10 |
| ఆధునిక కవితా విమర్శ (253వ భాగం)–జి. లక్ష్మీ నరసయ్య ప్రముఖ విమర్శకులు | 10 |
| విద్యార్థులారా డా.టి .అక్కిరాజు, IQAC కోఆర్డినేటర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం, ఏలూరు జిల్లా,AP | 12 |
| చిక్కుముళ్ల విప్పుకొనే ముల్లుకర్ర– డా.జి.వెంకట రమణ, తెలుగు శాఖాధ్యక్షులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరం, ఏలూరు జిల్లా. ఆంధ్ర ప్రదేశ్. | 13 |
| విద్య & నా తెలుగు గొప్పదనం ఐ.కనకాంజలి1BSC(MPCS)GDC గణపవరం, ఏలూరు జిల్లా, AP– | 14 |
| నేను ఉగాది పచ్చడి కలసి ..పెట్లు ప్రియాంక II B.Sc. (MPCs) GDC గణపవరం, ఏలూరు జిల్లా, AP | 15 |
| శిరోజాల సరోజా అంటే నేనేనండోయ్ బాబు బేబీ సరోజిని IIMPC GDC గణపవరం,ఏలూరు జిల్లా, AP | 16 |
| ఏం రాయాలబ్బా....ఆలోచిస్తూ....S.పూజిత II .B.Com (CA) GDC గణపవరం, ఏలూరు జిల్లాAP | 18 |
| కథారచన నా యుద్ధం నా అనారోగ్యంతో–కృష్ణకావ్య– II .B.Sc GDC గణపవరం, ఏలూరు జిల్లా, AP | 20 |
| ఉత్తమశాస్త్రవేత్త– మేరీ క్యూరి–ఐ.కనకాంజలి I B.Sc.(MPCS) GDC గణపవరం, ఏలూరు జిల్లా, AP | 21 |
| గుడిసెలో కాలిన పేగు వాసన–బోయి భీమన్నడా.జి.వెంకటరమణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం ఏలూరు | 23 |
| వ్యవహారిక భాషకు అడుగు జాడ – గురజాడ ఎస్.అలేఖ్య I.BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం, ఏలూరు | 28 |
| విశ్వ నరుడు గుర్రం జాషువా–ఆర్.ఎన్.వి.సాయి సుమతి I Bsc.BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం, | 31 |
| మహా స్వప్న జయంతి–పీతల సత్య I BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ | 33 |
| తాపీ ధర్మారావుపి–ఏంజిల్ I Bsc.BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ | 35 |
| త్రిపురనేని గోపీచంద్కె–హేమ లత I BA ప్రభుత్వ డిగ్రీకళాశాల గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ | 36 |
| విశ్వనాథ సత్యనారాయణ–కె.రేణుక I BA ప్రభుత్వ డిగ్రీకళాశాల గణపవరం,ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ | 39 |
| చిలకమర్తి లక్ష్మీనరసింహం–డి దయామణి I B.Com(CA) ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం, ఏలూరు జిల్లా. | 42 |
| రంగనాయకమ్మ–కె.పల్లవి I.B.Com ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ | 45 |
| ప్రముఖ కవుల ముఖ చిత్రాలు | 47 |

# శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు గారి ఔదార్యం

శ్రీ.పి.మధురాజు ప్రిన్సిపల్ I/C
S.Ch.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,
ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198

ప్రతి ఒక్కరికి విద్య అవసరమని భావించి ఆయనకున్న 1800 ఎకరాల_భూమిని జిల్లాలో విద్యాసంస్థల నిమిత్తం దానం చేసిన స్వాతంత్ర్యసమరయోధులు, ప్రముఖ గాంధేయవాది, మహోన్నత వ్యక్తి, శ్రీ చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు గారు

శ్రీ మూర్తిరాజు గారు పశ్చిమగోదావరి జిల్లా చిననింద్రకొలను గ్రామంలో 1919 లో బాపిరాజు మరియు సూరయ్యమ్మ దంపతులకు జన్మించారు. శ్రీ మూర్తిరాజు గారి ధర్మపత్ని సత్యవతి దేవి గారు. వీరి పుట్టినిల్లు మొగల్తూరు గ్రామం. నారాయణపురంలో ప్రాథమిక విద్య,తణుకులో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించారు.

సర్దార్ దండు నారాయణరాజు గారి దేశ భక్తి, సమాజసేవా భావాలు మూర్తిరాజుగారిలో బలంగా నాటుకున్నాయి. తణుకు స్కూలులో చదువుతున్న రోజుల్లోనే విద్యార్థికార్యదర్శిగా ఉండి స్వదేశీ దుస్తులు ధరించి, ఖద్దరు టోపీ ధరించి స్కూలుకి వెళ్ళేవారు. కర్రసాము విద్యను అభ్యసించిన వీరు దినచర్యలో కూడా ఎంతో క్రమబద్ధమైన జీవితాన్ని అలవర్చుకున్నారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ వంటి నాయకుల ఉపన్యాసాలకు ఉత్తేజితులై చైతన్యబాటను ఎన్నుకొన్నారు.

1942 లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని బలపరుస్తూ ఉద్యమ కార్యకర్తలకు చేదోడు వాదోడై నిలిచారు. పశ్చిమగోదావరి జిల్లా బోర్డు సభ్యునిగా పోటీలేకుండాఎన్నికైయ్యారు. ఇదే మూర్తిరాజుగారికిమచ్చలేని రాజకీయ జీవితానికి రంగప్రవేశం అయ్యింది. 1952 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీకి తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి ఎన్నికయ్యారు. 1955 లో భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అందించిన వీరు తిరిగి 1955 లో విజయాన్ని అందుకున్నారు. 1961 లో అఖిల భారత సర్వోదయ సమ్మేళనాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరులో ఏర్పాటు చేశారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆచార్య వినోబా భావే, జయప్రకాశ్ నారాయణ, ఆర్యనాయకం చౌదరి, శంకర్ రావ్ దేవ్ వంటి నాయకులు ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

హరిజనులకోసం కాలనీలను, పేదలకోసం ఇళ్లను, బాటసారుల కోసం విశ్రాంతి గృహాలను, భూదాన యజ్ఞానికి అనేక ఎకరాలను, అనేక విద్యాసంస్థలకు స్థల భవనాలను దానం చేసిన అపర కర్ణుడు. మూర్తిరాజు గారు, తన తండ్రిగారి పేరిట చింతలపాటి బాపిరాజు ధర్మసంస్థను స్థాపించి ఉన్నత ఓరియంటల్, ప్రాథమిక, జూనియర్, డిగ్రీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో 68 విద్యాసంస్థలను స్థాపించారు. భారతీయ కళా పరిషత్తును స్థాపించి కళాత్మకమైన సేవలను అందించారు. కొల్లేరు ప్రాంత రైతంగానికి ఆయన ఎనలేని సేవలందించారు.

ది.19-06-1968న నరసాపురం గ్రామంలో లెనిన్ హై స్కూల్ అను పేరు మీద విద్యాలయం స్థాపించి ఉపాధ్యాయులకు ఆయన స్వంత ఖర్చులతో జీతాలు ఇచ్చి పోషించారుఅలా లెనిన్ హై స్కూల్ ఇసుక మెట్టలపై చిన్న తాటియాకుల పాకలో ప్రారంభమై దినదిన ప్రవర్ధమానమై పేరు ప్రఖ్యాతులు సాధించింది.అలానే ఏలూరులో సెయింట్ తెరెసా విద్యాసంస్థలకు 100 ఎకరాలు దానం చేశారు. గణపవరం, నిడమర్రు, తణుకు, నరసాపురం ఇలా

జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ వంటి నగరాలలో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 కళాశాల పునాదికి ఆయన కృషి చేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మూర్తిరాజు గారు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడింది. చివరి వరకు ఆయన నిజమైన గాంధేయవాదిగానే ఆయన ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయవాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసాహారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు.

మూర్తిరాజుగారి పక్క గ్రామమైన పెదనింద్రకొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతిపథం నుంచి మహాత్ముని చెరిగిపోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానోద్యమంలో భాగంగా మనజిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచుగుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహించారు.
అంతేకాదు విద్యారంగంలో మూర్తిరాజు గారు తనదైన ముద్రను వేశారు... అప్పట్లో భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ఎల్సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు.

బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూమి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరు పొందారు.

సినీరంగంలో ప్రముఖ హాస్యనటునిగా కొనసాగిన ఎంఎస్ నారాయణ,పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు.మాజీ మంత్రులు దండు శివ రామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణరాజులు ఆయన శిష్యులే స్మారక భవనాన్ని నిర్మించారు.

1964 లో ఫిన్ లాండ్ ప్రపంచ శాంతి మహాసభలకు భారత ప్రతినిధిగా వెళ్ళారు. 1971 లో మార్కెటింగ్ శాఖామాత్యులుగా, 1972 లో దేవాదాయశాఖామంత్రిగా, దేశీయ వైద్య శాఖా మంత్రిగా సేవలందించారు. సుప్రసిద్ధ చరిత్రకారుడైన శ్రీ బుద్ధరాజువరహాలరాజు గారు తన 'శ్రీ ఆంధ్ర క్షత్రియ వంశ రత్నాకరము' లో ఈయన గురించి వ్యాసము రచించారు. ఈయన 2012 నవంబర్ 12 న కాలం చేశారు.

# మనిషిని తయారు చేసే కవిత్వం

–డా.పెళ్ళూరు సునీల్

కవిసంధ్య పత్రికలో "మానాయిన పాట " గురించి నా అభిప్రాయం. శిఖామణి గారికి ధన్యవాదాలతో....

కవి చేసే పని అంతా ఇంతా కాదు. నమ్మిన సిద్ధాంతం సాక్షిగా తన గుండెను ముక్కలు చెక్కలుగా చేసి లోకం మీద వెదజల్లుతాడు. విసిరియబడ్డ ఆ ముక్కలన్నీ కన్నీటి తడికి విత్తనాల్లా మొలకెత్తుతాయి. కొందరు వాటిని కవితలు అంటారు. మరి కొందరు నిప్పుకణాలంటారు. సరిగ్గా ఇలానే నిప్పుల విత్తనాల్ని వెదజల్లే అతి కొద్దిమందిలో గోపాలయ్య ఒకడని నమ్ముతాను. హృదయం పరిచి ఉంచితే చాలు అతని అక్షరాలు అమాంతంగా మొలకెత్తి అగ్నిపూలు పూస్తాయి.

పద్దెనిమిది సంవత్సరాలుగా నిరంతరాయంగారాస్తున్న గోపాలయ్య వస్తువులోనూ, అభివ్యక్తిలోనూ, శైలిలోనూ, శిల్పం లోనూ స్వరంలోనూ రానురానూ పదునెక్కాడు. రాసిందంతా పుస్తకాలుగా వేసేసి చదివితే చదవండి చస్తే చావండి అనేవాడు కాదు అతడు. తన కవితలను తానే విమర్శించుకుని, తనని తానే శంకించుకొని, చిచేసి, పారేసి, వదిలేశాక ఏటికి ఎదురు నిలిచిన కవితల్ని మాత్రమే " మా నాయిన పాట " గా ప్రకటించాడు. వడపోత, ఎన్నిక,అగ్నిపరీక్షలకు నిలిచిన కవితలు కాబట్టే ఈ పుస్తకం ఇంత బాగా వచ్చిందని నా నమ్మకం. నమ్మకం ఏమిటి అది నిజం కూడానూ. నేటి కవులకు ఇతని విధానం సరికొత్త పాఠాలు నేర్పిస్తుంది. పాటిస్తే కవిగా తలెత్తుకు నిలబడతారు. లేకుంటే అటకపై పుస్తకాల మూటలై మిగిలిపోతారు.

మనిషి బతికున్నాడనడానికి రుజువు ఏమిటి? నిముషానికి 72 సార్లు పల్స్, 120/80 బిపి ఉంటే సరిపోతుందా? వేళకింత తిని అడ్డంగా దొర్లితే సరిపోతుందా? కాదంటున్నాడు గోపాలయ్య. ప్రాణం ఉండడం వేరు బ్రతికుండడం వేరే.బతికుండేవాడు ఎదుటివారి హృదయాలలోకి
ప్రయాణించాలి, మిత్రుని బాధకు భరోసా ఇవ్వాలి.
ప్రకృతిలో మమేకం కావాలి. అట్లా లేనివాడు బ్రతికున్న వాడు ఎలా అవుతాడని సందేహాన్ని వెలిబుచ్చాడు. అవునూ....నువ్వు నేను బ్రతికున్నట్టేనా? గుండెమీద చెయ్యి వేసుకుని.
ఆలోచిద్దామా.....

" రవ్వంత గాలి పీల్చి
ఓ గ్లాసుడు నీళ్ళు తాగి
మూడు పూటలా తింటున్నావు కదా
నువ్వు బ్రతికున్నట్టేనా "

గోపాలయ్య కవిత్వం నిండా మానవ సంబంధాల కోసం వెంపర్లాట కనిపిస్తుంది మనిషి కోసం పడే ఆరాటం కనిపిస్తుంది.వాకిలి ఊడిచే అమ్మ , పచ్చడి నూరే భార్య, పద్యాలు పాడే నాన్న, ఇంటికి రాని అన్న ఇలా తన కుటుంబం గురించి చెబుతున్నట్టుగా కనిపించినా ప్రతి పాత్ర వెనుక ప్రపంచీకరణ మిగిల్చిన శిథిల స్వప్నాలు వెంటాడుతూనే ఉంటాయ్. తాగొచ్చి పాటలు పాడే నాన్న గొంతులోంచి వ్యవస్థను మింగుతున్న కొండచిలువల్ని చూపిస్తాడు. గూడు కోల్పోయిన పిట్టల్ని, పడగవిప్పిన పాముల్ని, భయపడే ఉడుతల్ని వరుసగా బొమ్మ కట్టిస్తాడు. నిజానికి మా నాయన పాట కవితలోని స్వరంలో వ్యవస్థలోని అరాచకం పట్ల నిరసన కనిపిస్తుంది. బాగా పరిశీలిస్తే మన నుదిటిపై ఎవరో

బలవంతంగా రాసిన వ్యధాభరిత తలరాత కనిపిస్తుంది. మన చుట్టూ అల్లిన విష పంజరం భయపెడుతుంది. ఆ పంజరాన్ని బద్దలుకొట్టే గుండె ధైర్యాన్ని కవిత్వమే మనకు అందిస్తుంది.

"ఒరే నాయనా
అడవి తగలబడిపోతుంది
మనుషులు కూడా మండిపోతున్నారు అంటూ
ఓ సాకీ తీసేవాడు
అప్పుడు ఆ స్వరం లో
ఎన్కౌంటర్లో మరణిస్తూ
అరచిన ఉద్యమకారుని కేక ఉండేది "

ఈ సంక్షుభిత సమాజంలో స్తబ్దంగా బతుకీడుస్తున్న వారిపట్ల ఈ కవి వకాల్తా పుచ్చుకున్నాడు. వాళ్లకు కావాల్సిన వేమిటో మనకు విపులంగా కథలుగా చెప్పాడు. ప్రతి కథ వెనుక రగులుతున్న నిప్పుల్ని పోగేసి నెగడు రాజేస్తున్నాడు. 'కథ కావాలి' కవిత మొత్తం కవిలోని విప్లవ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుంది. ఉన్న దాన్ని ధ్వంసం చేసి ఉన్నతంగా పునర్నిర్మించే కళ గురించి ఈ కవిత వ్యాఖ్యానిస్తోంది.

"ఇప్పుడు
లేడి చంపిన
పులి కథ కావాలి
కొంగను చంపే
చేప కథ కావాలి
దేశంలోపల జరిగే కుట్రల కథలకు
నిప్పు పెట్టే
ఒక్క
అగ్గిపుల్ల కథ కావాలి "

ప్రపంచమంతా గాయాలతోట అయ్యాక ఇప్పుడు మనిషిని బ్రతికించు కోవాల్సిన అవసరం ఏర్పడింది. కవిత్వం ఆ పని చేయాలి. కవి అందుకు నడుం బిగించాలి. అక్షరం ఆయుధమై ముందు నడవాలి. అత్యవసర సమయాన్ని సూచిస్తూ గంట కొడుతున్న గడియారంలా గోపాలయ్య కనిపిస్తున్నాడు. అతని కవిత్వం నిండా మనిషితనం కోసం పరితపిస్తున్న పదాలు, కొత్తదనం కోసం చేతులు చేస్తున్న వాక్యాలు మనల్ని వెంటాడుతాయి.దేవుడు మరణించైనా సరే మనిషి బతకాలన్నది ఈ కవిత్వం ప్రతిపాదించే నూతన తాత్వికత.

" గాయపడు గాయపడు
గాయం నుండి
ఓ కొత్త ప్రపంచం
మొలకెత్తక పోదు
అప్పుడు భూమి కొత్తగా

ఆకాశం కొత్తగా
మనుషులు చుట్టూ ప్రేమ తెమ్మెర
దేవుడు మరణిస్తాడు
మనిషి బతుకుతాడు "

గోపాలయ్య కథ చెప్పినట్లు మొదలెడతాడు పాటలా సాగిపోతాడు. ఇతని కవిత్వం జలజలా పరిగెడుతుంది. ఆ పరుగులో గుర్రాల చప్పుళ్ళు, యుద్ధారావాలు, అరుపులు, కేకలు,ఆర్తనాదాలు వినిపిస్తుంటాయ్. ప్రవహిస్తున్న నది లాంటి వాక్యాల్ని కట్టకట్టి సముద్రమంత శక్తివంతమైన సంపుటిని కూర్చినందుకు సుంకర గోపాలయ్యకు నా అభినందనలు. నూతన అభివ్యక్తిలో మరో మలుపు తిరిగిన కవిత్వానికి "మా నాయన పాట" ఓ మైలురాయి.

## నాగరికత

– డాక్టర్ సుంకర గోపాల్

నేను కూర్చున్న ఈ నేల కింద
నువ్వు నడుస్తున్న ఈ భూమ్మీద
అక్కడెక్కడో
పొరలు పొరలుగా తిరుగుతున్న
నాగేటిసాళ్ల అడుగున
అలలు అలలగా కొనసాగుతున్న
నీటి లోపల్లోపల ఆ మట్టి కింద
కాలానికి సాక్ష్యమైన పుర్రో
చరిత్రకు ఋజువైన శాసనమో
తెగిపడిన రాజ్య పతాకమో ఉండే ఉంటుంది
బావిలో విసిరిన పాతాళ భైరవి కొక్కానికి
చిక్కిన వస్తువుల్లా
ఆ కింద స్మృతులజాడ
పసుపు కుంకుమ విభూది
బౌద్ధ పీఠమో ,పీరో, శిలువో ఏదో ఒక మత సామాగ్రి
మత మౌఢ్యంతో మండిన గుండెలో
సతీసహగమన అవశేషాలో దొరక్కపోవు

మొదటి మానవుడి అనుభూతి గీతం
జానపద స్త్రీ సహజ స్వరపేటిక
గజ్జెకట్టి ఆడిన ఆడపిల్ల పాదాల పసిడి కాంతిరేఖ
పనిముట్లు పట్టి జెండాలా ఎగిరిన చేతులు
తెల్లగా రాలిపడిన మేఘశకలం
ధారగా ప్రవహించే ఉమ్మనీరు
ఎక్కడెకడినుంచో హృదయాలు సాచిన చెట్టు వేర్లు
ప్రకృతి పారేసుకున్న పదచిత్రాలు
అడుగడుగునా దాగిన చారిత్రక సంభాషణ
ఎప్పటి నుండో నొప్పులు భరిస్తున్న నేల
కొనసాగుతున్న మట్టి బొమ్మల గాథ
నేను కూర్చున్న ఈ నేల కింద
నువ్వు నడుస్తున్న ఈ భూమ్మీద
మట్టి కన్న కలలు
సమాధిలో నుంచి మాట్లాడుతుంటాయ్
మనిషి మనిషిగా మెరుగుపడటానికి మించిన
సరి కొత్త నాగరికత ఏముంటుంది?

## వీలునామా

– సాంబమూర్తి లండ

ఏ రోజుకు ఆ రోజు
జీవించడానికొక
హేతువును దొరకబుచ్చుకోవాలి
ఎప్పటిదో
మట్టికొట్టుకుపోయిన వాక్యాన్ని దులిపి
మరోసారి పెదవులతో తడిమి
కళ్ళకు అయిన గాయాలను
రెప్పలకు తెలీకుండా సర్దుకుంటుండాలి
మంచుతో మెరిసే
శిఖరాల మీదే దృష్టంతా
లోయలు పాడే శిశిరగానం వినడానికి
చెవుల్లేని వాళ్ళే చుట్టూ
పరిస్థితుల ప్రిజం గుండా
ఒలికిపోయే రంగులన్నీ
ఒకే తెల్లకాంతి బిడ్డలని చెబితే మాత్రం
చూడ్డానికి కళ్ళుండొద్దూ
ఐనా ఎప్పుడో సారి
అన్నీ వదిలేసి వెళ్ళక తప్పని
పూలతోట ఇది
నదులు వెల్లువెత్తుతున్నా
దాహంతో కూలిపోయే మనుషులకో
ముద్దు పెట్టుకున్నట్టే పెట్టుకుని
గుండెల్లోకి దిగబడే కరవాలాలకో
నరికే చేతుల కింద
తలను పెట్టినట్టే పెట్టి
తిరిగి కాళ్ళు నుండీ చివుళ్ళేసే చెట్లకో
ఎవరికో రాసిచ్చేసి వెళ్ళాలి జీవితాన్ని

## ఆధునిక కవితా విమర్శ (253వ భాగం)

**-జి. లక్ష్మీ నరసయ్య ప్రముఖ విమర్శకులు**

ఎప్పటికప్పుడు కొత్తగా రెక్కవిప్పుతున్న సామాజిక ఘటనల వెంటా, ఆందోళనల వెంటా నడుస్తూ మనకు చాలా కవిత్వం వచ్చింది.వస్తుంది.

మతాన్నీ, మాంసాహారాన్నీ అడ్డం పెట్టుకుని దళితుల్నీ ,ముస్లింలనీ చిత్రవధ లు చేసి చంపినప్పుడు ఆగ్రహంతో కవిత్వం వచ్చింది.పౌరసత్వం పేరుతో అప్రజాస్వామిక ధోరణి కి కేంద్రం తెర తీసినప్పుడు రాజ్యాంగ స్ఫూర్తినీ, హక్కుల ప్రాణ సంవేదనలనీ నింపుకుని వాడిగా వేడిగా కవిత్వం వచ్చింది. ప్రభుత్వం నోట్ల రద్దుతో జన జీవనాన్ని అతలాకుతలం చేసినప్పుడూ, నల్ల చట్టాలను తెచ్చి రైతులను కార్పొరేట్ లాభాల గోతుల్లోకి లాగినప్పుడు కూడా మన కవులు తీవ్రంగా నిరసన తెలుపుతూ రాశారు.రాష్ట్ర ప్రభుత్వాలను అప్రజాస్వామికంగా కూల్చి దొంగదారుల్లో అవినీతి రాజకీయాలు అధికారాన్ని చేజిక్కించుకున్న సందర్భంలో నూ, ఒక్కొక్కటిగా దేశ ఆస్తుల్ని కార్పొరేట్ వ్యాపారానికి దాసోహం చేసినప్పుడు కూడా తెలుగు కవులు కన్నెర్ర చేశారు.

బిల్కిస్ బాను రేప్ కేసులో శిక్షపడ్డ నేరస్తుల్ని మధ్యలోనే వదిలి వారి మెడల్లో యోగ్యతా పత్రాలను వేలాడదీసిన కపట క్రూర నీతిని కూడా , తక్కువ మందే అయినా, నిలదీశారు కవులు.ఈ విధంగా కవిత్వాన్ని చలనంలో ఉంచడమే కాకుండా మిగతా సాహిత్య ప్రక్రియల కంటే కవిత్వం నాలుగడుగులు ముందే ఉండేట్లు గా చేయగలిగారు.కానీ

వీటన్నిటినుంచీ ఒక తాత్విక సారాన్నీ , కాలం కంగాళీగా కురిపించే మలం స్వభావాన్నీ జనరల్ ప్లేన్ లో నిలబెట్టి ఉత్పన్నమైన కవిత్వం ఈనాడు మనకు చాలా తక్కువ .

ఇదే మాట ఈమధ్య జరిగిన కవిత్వ గోష్టిలో అన్నప్పుడు కొంతమంది యువకవులు దీన్ని వివరించమని కోరారు.సమకాలీన సామాజిక, రాజకీయ, సామూహిక, వ్యక్తిగత అనుభవాల సారాన్ని తత్వం గా మలుస్తూ , చింతనాత్మక సంవేదనగా మలుస్తూ నిర్మితమయ్యే కవిత్వానికి ఉదాహరణ లు అడిగారు.అక్కడ కొన్ని ఉదాహరణలు ఇచ్చాను.ఇక్కడ ఇటీవలే నాదృష్టికి వచ్చిన కవిత ఇస్తున్నా చూడండి.

"పుట్టకముందే దారి తప్పిన
కొన్ని జీవితాలు ప్రపంచానికి
మార్గనిర్దేశం చేయాలని చూస్తుంటాయి
అంధుడొకడు ఆనందంగా
చందమామ అందాన్ని వర్ణిస్తుంటాడు
పొద్దుగుంకే సరికంతా
దయ్యాలు సమావేశాలు పెట్టి
చీకటికి ఆవాహన మొదలుపెడతాయి
పగటి కలలన్నీ
నిజం చేసుకోవడానికి
ప్రతి ప్రతుడూ ప్రయత్నం చేస్తుంటాడు
రంకెలేసుకుంటూ
రాక్షస ఉపమానాలన్నీ
దుమ్మురేపుకుంటూ తిరుగుతుంటాయి
అబద్దాలన్ని సిగ్గు నటిస్తూ
నిజాల దుస్తులు ధరించి
రోడ్డు పక్కన నిలబడి
తటస్తులకోసం కన్నుగీటుతుంటాయి
కత్తి కనపడదు
తుపాకీ కనపడదు
అప్రమత్తత కాకపోతే
యుద్ధ తంత్రాలు అర్థంకావు
అక్షరాలు కళ్లలో దిగబడతాయి
మాటలు చెవుల్లో తూటాలవుతాయి
ఎదుటి పక్షంలో ఉండాల్సిన బ్రూటస్
నీ సరసన నిలబడి

విలువిద్య నేర్పుతుంటాడు
నువ్వు నిలబడిన వరుసలో
ముందున్నవాడి మాటలు ఇవి"(దగ్గుమాటి పద్మాకర్)

కథకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న పద్మాకర్ మంచి కవి కూడా.పై కవితలో దిగంబర కవుల సూటిదనం ఉంది.తమ కాలం మీద వాళ్ళు ఎక్కుపెట్టిన తాత్విక బాణాల లాంటి వాక్యాలు ఉన్నాయి.వ్యవస్థ యొక్క రాజకీయ, తాత్విక దగుల్బాజీ తనం,హిపోక్రసీ చింతనాత్మక డిస్కోర్స్ గా వెలువడ్డాయి.వ్యక్తుల స్థాయిలోనూ ఈ సంవేదనను ఆపాదించుకోగల సౌలభ్యం పోయెమ్ లో ఉంది.ఇందులో ఉంది సమకాలీన చిత్రమే.వివిధ ఘటనల నుంచి వ్యవస్థ పట్ల సమకూరిన తాత్విక సారం ఇది.

సమకాలీన కవిత్వంలో సన్నగిల్లుతున్న ఈ రకమైన తాత్విక కంపనకున్న విలువ ఎక్కువ.

## విద్యార్థులారా

**డా.టి .అక్కిరాజు, IQAC కోఆర్డినేటర్**
**S.Ch.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,**
**ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

విద్యార్థుల్లారా
విజయాలకై వీక్షిస్తున్న వెన్నెల వెలుగుల్లారా !
కారు మీరు కలములు విధి చేతిలో
కాబోరు హలములు ఏ చేనులో
మీరు మీరే...మీ దారి మీదే
కారా మీరు మొక్కలు ఈ ప్రపంచమనే రహదారికి విద్యార్థులారా
కాబోరా మీరు నీడలు
విసిగిన బాటసారికి విద్యార్థులారా
చిన్నవాళ్లే మీరింకా
ఈ జీవితాన్ని అర్థం చేసుకొనుటకు
కానీ ప్రయత్నించమంటాను నేను
మీ చిరు జ్ఞానంతో
ప్రయత్నించండి పారిపోకండి సుమా విద్యార్థులారా
ఎంతో ఉంది మీ కోసమీ ప్రపంచంలో
ఎంతో ఉంది దానికోసం మీలో
నేర్చుకోండి విషయావగాహన మర్వకండి.
మనిషి అంచనా విద్యార్థులారా
ఉన్నాము కలసి కొంతకాలము
వీడుతున్నాము నేడు కాలప్రకారము

కొంతే కాలమైనా వింతేమి లేకపోయినా
ఎంతో కొంత గర్వకారణమే విద్యార్థులారా
నేనెక్కడ ఉన్నా మీ జ్ఞాపకాలు నావే
నా హృదయములో అవి శాశ్వత లయలే
మరచిపోలేని సాంగత్యము మనది
కృతజ్ఞతలు చెప్పవలసిన బాధ్యత నాది విద్యార్థుల్లారా

## చిక్కుముళ్లు విప్పు కొనే ముల్లుకర్ర

డా.జి.వెంకట రమణ, తెలుగు శాఖాధ్యక్షులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరం,
ఏలూరు జిల్లా. ఆంధ్ర ప్రదేశ్. -534198

నిత్యము వెలిగే ఒక దీపం
అనేకమంది పిల్లల చీకటి జీవితాల్లో ఒక గొప్ప వెలుగు
కొన్ని వేల మంది విద్యార్థుల హృదయ కుసుమాల్లో
పరిమళించిన సుగంధం. అనేకుల భవిష్యత్తుకి దారి చూపే దిక్సూచి
జీవితంలో ఏర్పడే చిక్కుముళ్లు విప్పుకొనే ముల్లుకర్ర.... టీచర్....
బడిలో చెప్పే పాఠం, జీవితంలో తగిలిన గుణపాఠం రెంటినీ ముడివేసి మన
మనసుల్ని కుదుపుతాడు.మెదడులో ముద్రిస్తాడు. హృదయంలో నిండిపోతాడు.
నిజంగా టీచరే లేకపోతే మనిషి ఎంత అజ్ఞానంలో, అంధకారంలో అవివేకంలో కూరుకుపోతాడు....
మనలోని ప్రతిభను గుర్తించి,సత్యాన్ని వెలికితీసే నిత్య పరిశోధకుడు,
నిత్య విద్యార్థి, నిత్య చలనశీలి....టీచర్
బాధలో, భద్రతలో, బాధ్యతలో టీచర్ చెప్పిన మాటలు
బడి గంటలుగాఎల్లప్పుడూ గుండెల్లో మోగుతూనే ఉంటాయి...
ప్రతి పిల్లోడు"అవును మన సార్ చెప్పింది నిజమే..అప్పుడు తెలీలేదు మాష్టారు చెబుతుంటే...
ఇప్పుడవన్నీ గుర్తుకొస్తున్నాయి" అంటూ తలవని రోజుండదు.
నిజంగా పిల్లలతో బడిలో....
మాటల ప్రవాహం, నదులు, కొండలు, పర్వతాలు, సముద్రాలూ అన్నీ మాటల్లోనే బొమ్మలు సృష్టించి మరో
కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్ళిపోతాడు... టీచర్
ఆ ఆనందం మాటల్లో చెప్పలేనిది....
సమాజానికి చెబుతాడే కానీ చెప్పించుకోడు...
ఇస్తాడే కానీ ఆశించడు. పంచుతాడే కానీ పాదుకోడు...
కరిగిపోతూ వెలిగించే కొవ్వొత్తి టీచర్

కరుగుతున్నందుకు బాధపడదు కాని,

ఇంకొకరు వెలుగుతున్నందుకు సంతోషిస్తాడు...

అదే టీచర్ గొప్పతనం...

అపార అనుభవజ్ఞులు, అదర్శులు,ఆత్మీయులు, ఔదార్యులు

ముఖ్యంగా నన్ను ప్రభావితం చేసిన

మా గురువులందరికీ టీచర్స్ డే సందర్భంగా

హృదయాక్షర కుసుమాంజలి.

***TEACHER IS A REAL HERO AT ALL TIMES. I am so proud to be a Teacher.....***

## విద్య

విద్య విలువను చెప్పిన

అమ్మా నాన్నల మాట

నా బతుకుకు వెలుగుబాట

అక్షరాలనన్ని ఒక్కొక్కటిగా

ఒడిసి పట్టి మదిలో చేర్చినపుడు

నా లోని అజ్ఞానందకరం

తొలిగిపోయి వెలుగు నిండి నా ఆక్షణం

వెలిగెను నాలో జ్ఞాన జ్యోతులు నింపింది

నాలో కొత్త ఆలొచనలు బీజాం వేసి

సంస్కరణ దింది నాలో నింపెను జీవనసారం

విచక్షణ నేర్పి బతుకుకు ఆదేరాని మనసు నిండింది

విలువలు నేర్పిన విద్య

నా విలువను సైతంపెంచింది

వినయం నా సొంతం చేసి

అపురూపమైన విజయం అందించింది

విద్య బతుకును మార్చిన

విద్య భవితను తీర్చింది!!!

ఐ.కనకాంజలి 1BSC(MPCS)

**GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

## నా తెలుగు గొప్పదనం

పుడమి జడలో పరిమిళ' పద కుసుమం

విశాల జగత్తులో ప్రశాంత భావ సుందరం

హరివిల్లెరుగని మనోహర మది వర్ణం

మధురిమ లిఖితం....

కమనీయ వచనం.....

మన హృదయ స్పందన భాషా వనం

సొగసైన రాగం....

రమణీయ శ్రవణం.....

మన ఎద పలికే 'సాహిత్య గంధర్వ గానం'

ఇదే నే తెలుప గలిగిన

నా తెలుగు గొప్పదనం

తెలుగు భాష నా మాతృభాష కావడం

నాకు గర్వ కారణం

ఐ.కనకాంజలి 1BSC(MPCS)

**GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

# నేను ఉగాది పచ్చడి కలసి .....

**పెట్లు ప్రియాంక II B.Sc (MPCs)**
**GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

ఉగాది అంటే కొత్త సంవత్సరానికి నాంది. ఉగాది రోజున ఉగాది పచ్చడి తినడం మన తెలుగు వారి సాంప్రదాయం. ఉగాది పచ్చడి అంటే షడ్రుచుల కలయిక దీనికి అర్థం జీవితంలో సుఖం దుఃఖం ఏదైనా సమానంగా తీసుకోవాలి అని ఏమైనా మన తెలుగు వారి సాంప్రదాయాలు గొప్ప అర్ధవంతంగా ఉంటాయి. ఉగాది అయిన కొన్ని రోజుల తర్వాత ఎండలు బాగా ముదిరాయి. జనమంతా ఉడుకుతో ఉక్కబోతున్నారు.

పంటలు కోతకు వచ్చాయి ఎలా ఉండగా ఇంతలో ఉమామహేశ్వరం అనే ఊరిలో ఒక తల్లి పురిటి నొప్పులతో బాధ పడుతుంది అసలే మిట్టమధ్యాహ్నం నొప్పులతో బాధపడుతూ ఒక ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. కొన్ని నెలల తర్వాత ఆ బిడ్డను ఉప్పులూరు తీసుకెళ్లారు.ఆఊరు మా ఊరు.నా పేరు ప్రియాంక. నాకు ఒక అన్నయ్య ఒక తమ్ముడు ఉన్నారు.నాకు ఆరు నెలలు ఉన్నప్పుడు నాకు ఆరోగ్యం బాలేదని ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చే సరికి చీకటి పడి జోరుగా వర్షం కురిసింది అంట. నేను తడిచి పోతానేమో అని భయంతో మా వాళ్లు నన్ను చాలా జాగ్రత్తగా కవర్లో పెట్టి తీసుకెళ్లారంటా. అప్పుడు నన్ను ఇంటికి తీసుకు వెళ్ళాక నేను కదలట్లేదు.మెదలడం లేదు. అప్పుడు మా వాళ్ళు నేను చనిపోయానని చాలా కంగారు పడ్డారంట.అప్పుడు మా నానమ్మ కన్నీటితో ప్రార్థన చేశాక నేను ప్రాణాలతో ఉన్నానని తెలిసింది. చాలా సంతోషపడ్డారు.

నా చిన్నప్పుడు ఒక ఐదు సంవత్సరాలు ఆడుకుంటూ గడిపేశాను. తర్వాత నన్ను మా గ్రామంలో ఉన్న m. P. P గవర్నమెంట్ స్కూల్లో చేర్పించారు.నేను ఐదవ తరగతి వరకు అక్కడే చదివాను. అప్పుడు చిన్నతనం కాబట్టి ఆడుతూ పాడుతూ అల్లరి చేస్తూ బాగా గడిపేవాళ్ళం నాకు అప్పుడు ఇద్దరు మంచి స్నేహితులు పరిచయమయ్యారు. దివ్య పూజిత మేము బాగా కలిసి ఉండేవాళ్ళం బాగా అల్లరి చేసే వాళ్ళు కూడా ఆ చిలిపి చేష్టలు గుర్తు చేసుకుంటూ ఉంటే నాకు చాలా సంతోషంగా ఉంది.

తర్వాత హై స్కూల్ కి వెళ్ళాం మేము ఆరవ తరగతి లో అడుగుపెట్టిన తర్వాత సమైక్యాంధ్ర వచ్చింది. అప్పుడు ఒక మూడు నెలలు ఇంటిదగ్గర చాలా సరదాగా సంతోషంగా ఉన్నాం. మళ్లీ పాఠశాల తెరిచారు ఇంకా ఏం చేయలేక కష్టంతో స్కూలుకి వెళ్లి అలా ఇష్టం లేకుండానే చదివాము అక్కడికి వెళ్ళిన చదివేది ఏమీ ఉండేది కాదు. అల్లరి తప్పు అయినా అల్లరి చేస్తేనే బాగుంటుంది కదా నాకైతే అలా నీ ఇష్టం నేను ఎప్పుడూ చేస్తూనే ఉంటా. అలా పదవ తరగతి కి వచ్చేసాం. ఇంకా అల్లరిపెరిగింది. ఇంకా స్నేహితులు కూడా పరిచయమయ్యారు. అందరికన్నా నేను జ్యోతి సంతు బాగా కలిసి ఉండేవాళ్ళం. పదవ తరగతి పూర్తి అవ్వగానే నా స్నేహితురాలు జ్యోతికి పెళ్లి చేసేసారు. అప్పుడు నాకు చాలా బాధగా అనిపించింది. తర్వాత పరీక్షల ఫలితాలు వచ్చాయి. అన్ని పాస్ అయిపోయాను నాకు సంతోషంగా అనిపించింది. తర్వాత ఇక ఇంటర్లో చేరాలి కదా.

నేనైతే ఇంటర్ గణపవరంలో ఉన్న చాణక్య జూనియర్ కాలేజీలో చేరాను. ఆ కాలేజీలో అనే ఇద్దరు స్నేహితులు పరిచయమయ్యారు.బాగాదగ్గరయ్యారు. స్కూల్లో ఉన్నప్పటికంటే కాలేజీకి వచ్చాక ఇంకా చాలా అల్లరి చేసేదాన్ని. వయసు పెరిగే కొద్దీ నా అల్లరి కూడా పెరిగింది. ఎవరికైనా అయితే వయసు పెరిగే కొద్దీ జ్ఞానం

పెరుగుతుంది. కానీ నాకు అలా కాదు. అక్కడ రేఖ మేడం ఉండేవారు. అల్లరి వల్ల మిమ్మల్ని ఎంత చెప్పినా గాని చాలా బాగా చూసుకునే వారు. మేము ఆ కాలేజీ కి వెళ్ళిన సంవత్సరమే ఆ కాలేజీ సిల్వర్ జూబ్లీ చాలా బాగా పార్టీ చేశారు. బాగా ఎంజాయ్ చేశాం. అలా ఆ కాలేజీలో రెండు సంవత్సరాలు గడిచాయి. తర్వాత పరీక్షలు వచ్చాయి. బాగా రాశాను. అలా ఇంటర్ అయిపోయింది.

తర్వాత ఏ అంటువ్యాధి వచ్చింది. ఇది చాలా బాధాకరమైన విషయం దీనిని మాత్రం ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కష్టంగా ఎదుర్కొన్నారు. దీని గురించి అందరూ రాసి ఉంటారు. సార్ కి కూడా నా కథలో కూడా అది చదివితే నా కథ బోరింగ్ గా ఉంటుందని దాని గురించి రాయటం లేదు. ఇప్పుడు తర్వాత వ్యాధివల్ల పెట్టుకొని ఇబ్బంది పడుతూ రోజు కాలేజీ కి వెళ్ళవలసి వస్తుంది.

నేను డిగ్రీ శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో చేరాను. నాకు మాస్క్ పెట్టుకోవడం అంటే అసలు ఇష్టం లేదు. కానీ తప్పనిసరి పెట్టుకోవాల్సి వస్తుంది. అలా ఫస్ట్ ఇయర్ గడిచిపోయింది. ఎలా గడిచిపోయిందే కూడా తెలియదు. పరీక్షలు వచ్చాయి. బాగానే రాశాం. ఫస్టియర్ ఎలా గడిచిపోయిందో కూడా తెలియదు. మాకు తెలియకుండానే మేము సీనియర్స్ అయిపోయాం. ఇప్పుడు కూడా ఎంజాయ్ చేస్తూ బాగానే చదువుతున్నాను. నా జీవిత కథ నా లైఫ్ లో ఇలా రాస్తానని ఎప్పుడూ అనుకోలేదు. నా చిన్ననాటి జ్ఞాపకాలు అని గుర్తుచేసుకున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మా తెలుగుసార్ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## శిరోజాల సరోజా అంటే నేనేనండోయ్ బాబు

– **బేబీ సరోజిని** II(BSC)MPC

**GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

నాపేరు బేబి సరోజిని. మాది అందమైన ఒక పల్లెటూరు. నేనుఇప్పుడు నా గురించి నా జీవితంలో జరిగిన విషయాలను గూర్చి నా సమస్యలను గూర్చి నేను వాటిని ఎలా ఎదుర్కొని నిలచానోవాటిని ఎలా జయించాను. మీతో చెప్పి పంచుకుంటాను. వాటిని తెలుసుకుందురు రండి.

నేను నా తల్లిదండ్రులయిన వెంకటేశ్వర్లు, మరియమ్మ గారికిచివరి కూతురుని. నేను అర్థవరం గ్రామంలో జన్మించాను.కానినేను చిన్నతనం నుంచి మా అమ్మమ్మ గారి ఇంటి దగ్గర పెరిగాను. నాకు అక్క అన్నయ్య ఇద్దరూ ఉన్నారు. అత్తకి చిన్నతనంలోనే పెళ్లయిపోయింది. తనకి ఇద్దరు పిల్లలు అక్క అత్తగారి ఇంటి దగ్గర ఉంటుంది. నేను అన్నయ్య అమ్మమ్మగారి ఇంటిదగ్గర ఉండేవాళ్ళం. నేను చిన్నప్పటి నుంచి ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న నాకు చాలా ధైర్యం ఎక్కువ నేను ఏ విషయాన్ని అయినా చాలా సులువుగా నాకు నేనే పరిష్కరించుకుంటాను.

మా ఇంట్లో ఆర్థిక సమస్యలవల్ల మా అమ్మ నా చిన్న వయసులో నాకు మూడు సంవత్సరాలలోనే నన్ను మా అమ్మమ్మ గారి దగ్గర వదిలి మా అమ్మ కువైట్ దేశానికి వెళ్ళింది.నాకు చిన్నప్పుడు అమ్మప్రేమకు దూరంగా ఉన్నాను కానీ ఆ అమ్మ ప్రేమ మొత్తం అమ్మమ్మ చూపించేది. మా నాన్న చాలా తాగుడికి బానిసయి చాలా విపరీతంగా ఉండేవాడు. మమ్మల్ని అస్సలు పట్టించుకునేవాడు కాదు. తన లోకంలో తను ఉండేవాడు. ఇంట్లోకి డబ్బులు ఏమి ఇవ్వకుండా మొత్తం పనికి వెళ్లిన డబ్బులు అన్నీ తాగేసేవాడు. అంతేకాకుండా ఎన్నో అమానాలను ఎదుర్కొనేవారము. అందరూ మమ్మల్ని చిన్నచూపు చూసేవారు. అందరూ మమ్మల్ని ఎగతాళిగా చూసేవారు.

మా స్నేహితులు కూడా నన్ను ఆటపట్టించేవారు . మా నాన్న ఇలా తాగిరోడ్డు మీదపడిపోయాడని అన్నప్పుడు నాకు చాలా బాధగా ఉండేది. కొన్నిసార్లు నాకు నేనే ఎంతగానో ఏడ్చేదాన్ని.చాలాసార్లు అమ్మని కూడా కొట్టేవాడు. మేము చిన్నప్పుడు మాకు ఏమీ తెలియదు.నాన్న అమ్మని ఎందుకు కొడుతున్నాడో తెలియదు. నేను ఎంతగానో ఏడ్చేదాని. కొన్నిసార్లు నాన్న దగ్గరికి రావడానికి కూడా భయపడేదాన్ని. భయంగా ఉండేది. కానీ నాన్న నన్ను ఎప్పుడు ఏమీ అనేవాడు కాదు.నన్ను అంతగానో ప్రేమించేవాడు.అమ్మతో ఎలా ఉన్న నన్నుమాత్రం చాలా బాగా చూసుకునేవాడు. బహుశా ఇదేనేమో తండ్రి ప్రేమంటే.

నాకు మా అన్నయ్య అంటే చాలా ఇష్టం. నన్ను చాలా బాగా చూసుకుంటాడు. నాకు ఏమీ అవసరమో నేను చెప్పకుండానే అన్ని తెలుసుకుని వాటిని అడగక ముందే నాకు తెచ్చి ఇచ్చేవాడు. అమ్మకి ముందు అక్క పుట్టింది. అక్క పుట్టిన తర్వాత ఐదు సంవత్సరాలకు అన్నయ్య పుట్టాడు. అన్నయ్య పుట్టాక అందరూ మా బంధువులు, మా ఇంటి పక్క వారు అందరూ నీకు ఇద్దరు పుట్టారు కదా. ఒక అమ్మాయి ఒక అబ్బాయి పుట్టారు కదా. ఇంక ఎందుకు ఆపరేషన్ చేయించుకో. నీ భర్త సరిగ్గా ఉండడు. తాగేసి తిరుగుతాడు. ఇంకొకరు పుడితే నీవుపోషించలేవు. ఇంతమంది పిల్లల్ని ఎలా పెంచుతావని అందరూ అన్నారు . కానీ మా అమ్మ మాత్రం ఎవరి మాట వినకుండా నాకు ఇంకొకరు కావాలి .

నా పిల్లల్ని నేను కష్టపడి పెంచుకుంటాను. నా పిల్లలు నాకు బరువు కాదని అందట. అప్పుడు ఐదు సంవత్సరాల తర్వాత నేను పుట్టాను. అందుకే నేను అంటే అందరికీ ఇష్టం. చిన్నదాన్ని అందరూ ఎక్కువగా నన్ను ప్రేమిస్తారు. నేను ఏమి అడిగినా ఎవరుకాదనరు. నేను అడిగినవన్నీ అందరూ కాదనకుండా ఇస్తారు. అలాగే మా అమ్మ మమ్మల్ని పోషిస్తుంది. ఇప్పటికీ కువైట్లోనే కష్టపడి మమ్మల్ని పోషిస్తుంది. నాకు అన్నయ్యకు ఎక్కువ అటాచ్మెంట్.అక్కకి నాకు అంతలా ఉండదు. ఇప్పటికి వచ్చి మా అన్నయ్య నేను ఒక్కసారి కూడా గొడవ పడలేదు. నాకు ఏమి కావాలన్నా ఇస్తాడు. నాతో గొడవ పడడు అస్సలు.

మా అమ్మ మొదటిసారి కువైట్ వెళ్ళినప్పుడు నాకు మూడు సంవత్సరాలు ఉంటాయి. అప్పుడు మా అమ్మ మొదటిసారి మాకు ఒక ఉత్తరం రాసింది. అప్పుడు ఆ ఉత్తరం చదువుకుని ఎంతగానో సంతోషపడ్డాం. ఆ ఉత్తరం ఎప్పటికీ మా దగ్గర ఉంది. అది రాసి సుమారు 15 సంవత్సరాలు అయ్యి ఉంటుంది. దానిని ఇప్పటికీ నేను బయటకు తీసి చదువుతాను. అమ్మ మొదటిసారి ఉత్తరం రాసి పంపించినప్పుడు ఎంత సంతోషంగా ఉంటుందో. ఆ ఉత్తరం మళ్లీ ఇప్పుడు చదువుతున్నప్పుడు కూడా అంతే సంతోషంగా ఉంటుంది.

మేము చర్చికి వెళ్లాము. మా అమ్మమ్మ అమ్మ అక్క నాన్న కోసం ఎంతగానో ప్రార్థించేవారు. నాన్న మారాలి మమ్మల్ని అందరినీ నాన్నల మమ్మల్ని చూసుకోవాలి ప్రార్థించేవారు. అలాగే అందరి ప్రార్థనని దేవుడు ఆలకించాడు. మా నాన్న మారడం మొదలుపెట్టాడు . ఒకరోజు నాన్నకి ప్రమాదం జరిగింది కాళ్ళకి దెబ్బ తగిలింది. ఆపరేషన్ చేయించారు. అప్పుడు నాన్నని నేను అక్క ఇక్కడ ఉండి చూసుకునేవాళ్ళం.

అమ్మ డబ్బులు పంపించేది. అన్నయ్య హాస్పిటల్ కి అన్నిటికీ తిప్పేవాడు.అలా మా నాన్నకి మేమందరం చూసుకునేవాళ్ళం. అప్పుడు నాన్నలో మార్పు వచ్చింది. నా పిల్లలు నా భార్య నన్ను ఇంతలా చూసుకుంటున్నారు. నేను ఇక మారితే ఎలా చూసుకుంటారో అని మార్పు మొదలయ్యింది.దానితో నాన్న త్రాగడం మానేశాడు. మమ్మల్ని బాగా చూసుకోవడం మొదలుపెట్టాడు. దానితో మేము అర్థవరం మరలా తిరిగి వచ్చేశాము. అప్పటినుంచి నాన్న మొత్తం త్రాగుడు మానేసి మమ్మల్ని ఎంతగానో ప్రేమిస్తున్నాడు.

మేము ఒక్కొక్కసారి మా ఊరు అర్ధవరం రావడానికి కూడా భయమేసేది. ఎవరేమంటారు అని కానీ నాన్న మారి తరువాత మాకు అలాంటి భయం పోయింది. మమ్మల్ని ఎంతగానో ప్రేమిస్తున్నాడు. మాకు ఏమి కావాలన్నా తేవడం,మా అవసరాలను తీర్చడం అమ్మతో బాగా ఉండటం చేస్తున్నాడు. మాకు ఎంతగానో సంతోషంగా ఉంది . చాలా ఆనందాన్ని ఇస్తుంది.

మేము ఎక్కడైతే అవమానాలను ఎదుర్కొన్నాము. మళ్లీ అక్కడే మేము తలెత్తుకున్నాం. ఎవరైతే మమ్మల్ని చూసి ఎగతాళిచేసేవారో నాన్న మారడంతో వాళ్ళందరూ మమ్మల్ని చూసి సిగ్గుపడేవారు. ఈరోజు నాన్న ఒక ఊరికి పెద్దగా మారాడు. అందరూ నాన్నను చూసి గొడవపడేవారు. కానీ ఈ రోజు నాన్నే వాళ్ళందరి గొడవను తీర్చేవాడిగా మారాడు. మా ఊరిలో ఒక మంచి పేరును సంపాదించుకున్నాడు. నేను ఎలా అయితే నాన్నను చూడాలనుకున్నాను. నాన్న అలా మారిపోయాడు. మేము ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉన్నాము నాన్న,నేను, అన్నయ్య ముగ్గురం కలిసి ఉంటున్నాం. ఇంట్లో ఎంతో సంతోషంగా ఉంటున్నాం. ఇదే నేను కోరుకున్నది. ఇంత మంచి జన్మనిచ్చిన నా తల్లిదండ్రులకు ఎంతగానో ఋణపడి ఉంటాను. “ఇదే నా జీవితం నా ప్రపంచం.”

## ఏం రాయాలబ్బా ..... ఆలోచిస్తూ.....

**S.పూజిత II .B.Com (CA)**

**GDC గణపవరం. ఏలూరు జిల్లా. ఆంధ్ర ప్రదేశ్ -534198**

చిన్నప్పుడు చేసిన అల్లరి పనులు, చిలిపి పనులు ,సంతోషాన్ని ,ఆనందాన్ని గుర్తు చేసుకుంటున్నాను. బాధను గుర్తు చేసుకోను. ఎందుకంటే, బాధలు బంధువులు, కష్టాలు స్నేహితులు లాంటివి. ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. మళ్ళీ వెళ్లిపోతుంటాయి.కానీ సంతోషమనేది ఒక్కసారే వస్తుంది.అది పోకుండా మనతోనే ఉండిపోవాలనుకుంటాము. కానీ అది కూడా వెళ్ళిపోతుంది.

మా తెలుగు సార్ నా గురించి రాయమన్నారు. ఏమిరాయాలో తెలియక ఆలోచిస్తున్నా. ఆలోచిస్తూ ఆలోచిస్తూ,ఆలోచిస్తూ గుర్తుకు వచ్చినవి ఇప్పుడు రాయబోతున్నాను. ముందుగా మా ఊరి పేరు అడవికొలను మా కుటుంబంలో మొత్తం ముగ్గురముఉంటాము.నాన్నగారు,అమ్మ,నేను. మా నాన్నగారి పేరు రాంబాబు , అమ్మ పేరు జ్యోతి,నా పేరు పూజిత.నాన్న చేసే వృత్తి ఏమిటంటే V.R.O. అమ్మ టైలరింగ్.నేను వాళ్ళిద్దరికీ ఒక్కగానొక్క ముద్దుల, అందమైన గారాలపట్టీని. వాళ్ళిద్దరూ నన్ను మాటల్లో చెప్పలేనంత, ఎంత అంటేఅంత గాజు బొమ్మలా నన్ను ప్రేమిస్తారు. తాతయ్య, అమ్మమ్మ కూడా నన్ను చాలా అంటే చాలా బాగా ప్రేమిస్తారు.

అలాగేపెద్దమ్మ,పెద్దనాన్న,అన్నయ్యలు,అక్కలు, వదినలు అందరూ బాగా ప్రేమిస్తారు, మా అమ్మమ్మ గారికి మొత్తం సంతానం 5. అందులో మా అమ్మ చిన్నది. అలాగే మా అక్క,అన్నయ్య అందరిలో నేను చిన్నదానిని. అందుకే అందరూ నన్ను చాలా బాగా చూసుకుంటారు. అందరూ నన్ను చాలా బాగా ప్రేమిస్తారు. అంత బాగా చూసినా వారి మీద ఎప్పుడూ అలుగుతూ ఉంటాను.వారు ప్రేమతో మరల నన్ను బుజ్జగిస్తూ ఉంటారు .మా అన్నయ్యలు, అక్కలు అంటే చాలా ఇష్టం. నేను ఎప్పుడూఒకదానిననేఅని ఫీల్ అవ్వలేదు,ఎప్పుడు ఫీల్ అవ్వను కూడా. ఎందుకంటే అంత బాగా నన్ను ప్రేమిస్తారుకాబట్టి. మా అక్కల వాళ్ళ husbands బావగార్లు అందరూ నన్ను బాగా ఆట పట్టిస్తారు. బాగా ఏడిపిస్తారు. ఎందుకంటే అందరిలో చిన్నదాన్నని బాగా ఏడిపిస్తూ ఉంటారు. మేము ఏ ఊరికి అయినా,

ఎక్కడికైనా వెళ్లినా కలిసికట్టుగా వెళ్తాం. మాది చాలా పెద్ద కుటుంబం ఎప్పుడూ అలాగే ఎప్పటికీ మేము, మా కుటుంబం మా అంటే, అందరి కుటుంబం .మా ఒక్కరిది మాత్రమే కాదు.

ఆగస్టులో మా కుటుంబం అంతా కలిసి హైదరాబాద్ కి వెళ్ళాం. హైదరాబాద్ అంటే మాకు గణపవరం లాంటిది. అస్తమాను వెళ్లి వస్తాం. అక్కడ మాకు బంధువులు ఎక్కువే. అందుకే ప్రతి Summer కి వెళ్తాం. ఇంకా ఏమైనా విందులు జరిగినా వెళ్లి వస్తాం. ఆగస్టులో ఎందుకు వెళ్ళాము అంటే మా మావయ్య గారి అమ్మాయి మా వదిన పెళ్లి. అందుకే అందరము కలిసి వెళ్ళాము. మా వదిన పెళ్లి చాలా ఆర్భాటముగా, అంబరాన్ని తాకేలా సంబరాలు జరిగాయి. మేము ఆ పెళ్ళిలో చాలా enjoy చేశాము. అక్కడ చార్మినార్ కి వెళ్ళాము. హైదరాబాదులో చాలా ఫేమస్. మేము ఎప్పుడు హైదరాబాద్ కి వెళ్ళినా చార్మినార్ కి,కల్వరి టెంపుల్ కి ఆ రెండింటికి వెళ్లకుండా ఇంటికి రాము. అందరం కలిసి పెద్దమ్మ, పెద్దమ్మ పిల్లలు అన్నయ్యలు, వదినలు మొత్తం అందరం కలిసి వెళ్లి చాలా అంటే చాలా బాగా ఎంజాయ్ చేస్తాము.ఏ ఊరికి వెళ్లిన అందరమూ కలిసి వెళ్తాము.మేముడబ్బు,సంపద,ఆస్తిపాస్తులు ఉన్నవారము కాదు.

మాది చాలా మధ్యతరగతి కుటుంబం. మా తల్లిదండ్రులకు మా తాతయ్య, అమ్మమ్మ వాళ్లు ఆస్తులు, అంతస్తులు, పొలాలు, బంగ్లాలు ఏమియు ఇవ్వలేదు. కానీ ప్రేమ, ఆప్యాయత ,అనుబంధాలని మాత్రం ఇచ్చారు. ఇవే మా ఆస్తులు. వీటివల్లనే మేము ఇంతగా కలిసి ఉన్నామని ఎప్పుడూ అనుకుంటాం. ఇవే మా అమ్మమ్మ వాళ్లు మా తల్లిదండ్రులకు ఇచ్చిన ఆస్తులు. మా తల్లిదండ్రులు కూడా మాకు అవే ఆస్తులను ఇచ్చారు. ఎప్పుడు,ఎవ్వరమూ గొడవపడము. మా అంటే మొత్తం అందరం వస్తాం. ఆ పదానికి మా అంటే మా కుటుంబం అనిఅర్థం. ఎవరి ఇంటిలో ఏ ఆపద వచ్చినా అందరం ఆదుకుంటూ ఉంటాము. ఎప్పుడు మా కుటుంబంలో కలహములు, గొడవలు ఉండవు.అందరము ఐక్యముగా కలిసి ఉంటాము. ఎప్పుడు మా కుటుంబం అలాగే చిరునవ్వులతో వెదజల్లాలని ప్రార్థిస్తూ ఉంటాము.

**క్రిస్టమస్** పండుగను చాలా ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటాము. ఎందుకంటే సంవత్సరం మొత్తంలో ఇదే మాకు పెద్ద పండుగ. ఈ పండుగకి పిండి వంటలు వండుతారు. మొత్తం మా ఫ్యామిలీ అందరూ మా ఇంటికి వస్తారు. మా ఊరిలో అందరూ hostel ఎప్పుడు ఫుల్ అయింది.అని అడుగుతూ ఉంటారు. ఎందుకంటే మాది అంత పెద్ద ఫ్యామిలీ కాబట్టి. ఎవ్వరు ఎన్ని గొడవలు పెట్టినా, కలహములు వచ్చినా విడిపోని ఫ్యామిలీ మాది. మొన్న రీసెంట్ గాపేరుపాలెం బీచ్ కి వెళ్ళాము.ఎప్పుడూ ఆ బీచ్ కేవెళ్తాము.ఎందుకంటే అదే మాకు దగ్గరలో ఉన్న బీచ్ కాబట్టి. చాలా ఎంజాయ్ చేసాము. నన్ను కెరటం వచ్చి లాక్కుపోయింది.నాకు చాలా భయం వేసింది. దాని పుణ్యమా అంటూ, మళ్ళీ గట్టు మీద పడేసింది. ఒక్కసారిగా చాలా భయపడ్డాను .అక్కడికి అందరము కలిసి వెళ్ళాము. బాగా ఎంజాయ్ చేసాము. ఇది మా ఫ్యామిలీ గురించి.

ఇక నా గురించి చెప్పాలంటే ఏముంటుందిలేండి. నేను మా అమ్మగారికి ముద్దుల కూతురిని ,అలాగే మా నాన్నగారికి కూడా. నేను చిన్నప్పుడు చాలా అల్లరి చేసేదాన్ని. ఇప్పుడు కూడా అంత అల్లరినే చేస్తా. అందరిలో ఆఖరి దానిని అని అందరూ నన్ను బాగా ప్రేమిస్తారు. మా మామయ్యకి నేను అంటే ప్రాణం తన పిల్లల మీద కూడా ఉండదు. అంత ప్రేమ. అలాగే మా మావయ్య అంటే నాకు ప్రాణం. నేను మా మామయ్యని రా,అనిపిలుస్తాను. ఎలా అంటే చెప్పరామావయ్య, ఏం చేస్తున్నావురా?ఎక్కడ ఉన్నావురా?ఇలా అన్నమాట. మా ఇంటిలో నా జీవితం ఒక రంగుల పూలవనం.వెన్నంటే నా తోడుగా ఉండే నా తోబుట్టువులు.

నేను స్కూల్లో చదువుతున్నప్పుడు మా తెలుగు మేడం గారు చాలా బాగా చూసేవారు. చాలా బాగా పొగిడేవారు.కాని Maths sir మాత్రం చాలా తిట్టేవారు .లెక్కలు సరిగా చేయడం లేదు అని.నాకు అసలు లెక్కలు అంటే ఇష్టం ఉండేది కాదు,ఇప్పటికీ ఇష్టం ఉండదు. నాకు తెలుగు అంటే చిన్నప్పటి నుంచి చాలా ఇష్టం. మా స్కూల్లో ఉన్నప్పుడు మా తెలుగు మేడం గారు నన్ను బాగా పొగిడేవారు.ఎందుకంటే నాకు తెలుగు బాగా వచ్చని.కూడా నా చేతనే పాడించేవారు .ఇంకా చెప్పాలి అంటే మా తెలుగు మేడం గారు అంటే నాకు చాలా ఇష్టం, తెలుగు అంటే ఇంకా ఇష్టం. స్కూల్లో అందరినీ బాగా నవ్వించే దాన్ని. నాతోటి స్నేహితులందరూ నాతో చాలా సహవాసముగా ఉండేవారు టెన్త్ అయిపోయింది .

Inter లో join అయ్యాను. మంచిని బోధించే మిత్రురాలు నాకు దొరికింది . ఎప్పుడు గొడవలు పడే వాళ్ళంకాదు, మనస్పర్ధలు లాంటివి కూడా ఎప్పుడు ఆ మధ్య రాలేదు. తను అంటే నాకు ప్రాణం. తన పేరు అనూష తను నేను డిగ్రీలో విడిపోయాము. తనకి పెళ్లి అయిపోయింది. నేను చదువుకుంటున్నాను. ఇప్పటికీ ఫోన్ చేసి నాతో ఎప్పుడూ మాట్లాడుతూ ఉంటుంది. ఇంత చదువులు చదువుతున్నాను, ఈ స్థాయిలో ఉన్నాను ,అంటే కేవలం కారణం నా ఉపాధ్యాయులు, నా తల్లిదండ్రులు. వారి ప్రోత్సాహం వల్లనే ఈ స్థాయిలో ఉన్నాను. ఎంతగానో నా తోడు ఉండే నా స్నేహితులు. ఇలా నా జీవితాన్ని అందంగా రూపొందించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు.

స్నేహితులంటే నాకు చాలా ఇష్టం. ఒక్కసారి నమ్మితే ప్రాణాన్ని ఇచ్చే అంత ప్రేమ. ఇంకా వ్రాయాలి అంటే చాలా ఉంది. నాకు సమయం కూడా సరిపోదు. ఇంకా చెప్పాలంటే,నా జీవితం ఒక అందమైన రంగుల హరివిల్లు. ఇంకా చెప్పాలంటే అమృతంలాగా అందించే అందరి ప్రేమ,కరుణ,అప్యాయత ఎప్పుడూ నాపై ప్రేమ ఇలాగే ఉండాలని అనుకుంటూ ఉంటాను. ఇది వ్రాయడం వల్ల చిన్నప్పటి తీపి జ్ఞాపకాలు మొత్తం గుర్తుకు వచ్చాయి. చివరగా ఒక కోరిక, నేను బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి ఎదిగి అమ్మని, నాన్నని బాగా చూసుకోవాలనేదే నా కల.

## కథారచన నా యుద్ధం నా అనారోగ్యంతో

**కృష్ణకావ్య- II .B.Sc (BZC)**

**GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

మీకు తెలియని నేను నా జీవితం

అనగనగా ఒక ఊరు ఆ ఊరు లో ఒక చిన్న ఇల్లు  ఉండేది ఆ ఇంట్లో అమ్మ నాన్న చెల్లి అక్క ఉండేవారు చాలా ఆనందంగా సంతోషంగా ఉండేవారు అనుకోకుండా ఆ ఇంట్లో వాళ్ళ పెద్ద అమ్మాయి కి అనారోగ్యం వచ్చింది వారికి ఎవరూ లేరు దిక్కులేని స్థితిలో వాళ్ళు ఉండిపోయారు. అప్పుడు వాళ్ళ కి ఏమి  తెలియలేదు ఆ సమయంలో వాళ్ళ కి తెలిసిన ఒక వైద్యుడు వచ్చాడు  మీరు ఏమి కంగారు పడకండి అని చెప్పారు తెలిసిన వైద్యుడు ఉన్నారు సంప్రదించండి అని  చెప్పారు

ఆ తల్లిదండ్రులు ఒక ధైర్యం వచ్చింది తమ బిడ్డకి ఆరోగ్యం మెరుగుపడుతుంది అనే ధైర్యం వచ్చింది తమ బిడ్డని తీసుకుని హైదరాబాద్ కి వెళ్ళారు అక్కడ వైద్యులు 15 రోజు ల్లో చనిపోతాది అని చెప్పారు ఒక్క సారే. ఆ తల్లిదండ్రులు గుండెలు పగెలాల ఏడాచారు. ఎనఎన్న ఆశలు పెట్టుకున్న కూతురు ఏం చేయలేని దేని స్థితిలో తల్లిదండ్రులు

ఇంకా అంతా భగవంతుని మీద వదిలేశారు. మీరు ఇచ్చిన బిడ్డ ఇంక మీ ఇష్టం అని భగవంతుని మీద పెట్టేశారు మరలా ఆస్పత్రికి నమ్మకంగా వచ్చారు అయినా ప్రయోజనం లేకుండా పోయింది అలా ఎన్నో ఎన్నో హాస్పిటల్ కి తిప్పి తిరిగి ఇంటికి వచ్చారు ఆ కన్న తండ్రిని తమ బిడ్డ కోరింది ఒక్కటే నాన్న ఉన్న చనిపోయిన నాకు బావా లేదు ఎందుకంటే నాకు సరిపడినంత ప్రేమ మీ దగ్గర చూశాను అని చెప్పింది ఆ తండ్రి ఎంతో వేదనతో కుమిలిపోయాడు ప్రతిసారి ఆ తండ్రిని తమ కూతుర్లు నాన్న నాకెందుకు ఎన్ని బాధలు కష్టాలు నేను చనిపోయిన మీకు నేను గుర్తొస్తానా ఇలా ఎన్నో ప్రశ్నలు అడిగి ఆ అమ్మాయి ఎంతో కుమిలిపోయింది ఇప్పటికీ ఆ తండ్రి ఏమి చేయలేని పరిస్థితి ఎవరు లేరు వారికి వారే తోడు నీడని తమ కూతుర్ని మహారాణిలా చూసుకుంటాడు. ఆ తండ్రి కూతురు ఎప్పుడూ నాకు అనారోగ్యం నేను చనిపోతాను. చనిపోతానేమో అని ఎప్పుడూ బాధపడలేదు . ఉంటే ఉంటాం పోతే అని ఉంటే చనిపోతాం . ఎప్పటికైనా వెళ్ళిపోవాల్సిందేగా అని ఆ కూతురు ధైర్యంగా ఆరోగ్యంగా ఉంటేనే అన్నింట్లోనూ ముందుకు వెళ్లగలం. ఆరోగ్యమే మహాభాగ్యం

తొలి శ్వాస తీసుకున్నప్పుడు ఏడుస్తాం తుది శ్వాస విడుస్తూ ఏడిపిస్తాం ఈ రెండు ఏడుపుల మధ్య నవ్వుతూ నవ్వించే కాలమే నా జీవితం

నాకు నేనే ప్రశ్న

నాకు నేనే సమాధానం

నాకు నేనే ధైర్యం

ఎన్నోసార్లు బాధ

కొన్నిసార్లు సంతోషం

ఇదే నా జీవితం

భయం నీకు చేరువుతుంటే దానిపై యుద్ధం ప్రకటించు.

## ఉత్తమశాస్త్రవేత్త - మేరీ క్యూరి

**ఐ.కనకాంజలి** I B.Sc.(MPCS)

**GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198**

ఉత్తమ శాస్త్రవేత్త అయిన మేరీ క్యూరీ గురించి నాకు తెలిసిన విషయాలు మీకు వివరించాలనుకుంటున్నాను."మేరీ క్యూరీ" అనడం కంటే "మేడమ్ క్యూరీ" అనడం కరెక్ట్. చదువుకోవాలని తపన ఉంటే ఎన్ని కష్టాలు పడి అయినాసరే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని నిరూపించింది ప్రఖ్యాత శాస్త్రవేత్త. అందుకే,"మేరీ క్యూరీ" కాస్త "మేడం క్యూరీ"అయింది. డబ్బులు ఉంటే ఆస్తులుసంపాదించాలి అంటారు. కానీ, ఆమె సంపాదించిన ఆస్తి మొత్తం తన రీసెర్చ్ కోసమే ఉపయోగించింది.

ఆడవాళ్లకు యూనివర్సిటీలో చదువుకునే అవకాశం లేకున్నా అండర్ గ్రౌండ్ లో ఉండు లేకుంటే ఉంటే ఒంటరిగా ప్రొఫెసర్ తో పాటలు చెప్పించుకొను తన అనుకున్న లక్ష్యాన్ని సాధించింది." ఇక, నోబెల్ అందుకున్న మొదటి మహిళగా రికార్డ్ సృష్టించడమే కాదు". ఏకంగా ఫిజిక్స్ ,కెమిస్ట్రీ విభాగాల్లో నోబెల్ సాధించిన ఏకైక శాస్త్రవేత్త మన మేడం క్యూరీ . ప్రఖ్యాత వెనుక ఉన్న కష్టం అంతా ఇంతా కాదు.

మేడం క్యూరీ అసలు పేరు“మరియా క్లాడ్ ఉస్కా”. మేడం క్యూరీ నవంబర్ 7,1867లో పోలాండ్ లోనివాసలో జన్మించింది. ఈమె తల్లిదండ్రులు ఇద్దరుగొప్ప విద్యావంతులు. పైగా, టీచర్లుఐదుగురు సంతానంలో అందరికన్నా చిన్నది మన మన మేరీ క్యూరీ. ఎప్పుడూ చదువులో ముందుండేది. అది గుర్తించిన తండ్రి చదువుకోవడం లోమరింత ప్రోత్సహించారు.ఆమెకు పది సంవత్సరాలు ఉన్నప్పుడే 'టీవీ' వ్యాధితో ఆమె తల్లి మరణించింది. అయినా తండ్రి తన పిల్లల చదువు కోసం బాగా కష్టపడ్డారు. సెకండరీ స్కూల్లోఫస్ట్ క్లాస్ స్టూడెంట్ గా పేరు తెచ్చుకుంది మన మేడం క్యూరీ.

తరువాత మన మేడమ్ క్యూరీ యూనివర్సిటీలో చదవాలనుకుంది.కానీ, వాసాలో ఉన్న యూనివర్సిటీలో అబ్బాయిలు మాత్రమే చదవడానికి అనుమతి ఉండేది. అయినా సరే తను చదువుకుంటానని ఒత్తిడి చేసి, ప్రైవేటుగా అండర్ గ్రౌండ్ లో ఉండి తన చదువును పూర్తి చేసింది. అయితే వాస యూనివర్సిటీ డిగ్రీకి పెద్దగా గుర్తింపు లేదు. దీంతో ఫ్రాన్స్ వెళ్లాలని అని అనుకుంది.కానీ, చేతిలో డబ్బు లేదు దీంతో,అక్కడే5 ఎల్లపాటుట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించుకుంది. తను ఫ్రాన్స్ వెళ్లడానికి డబ్బు సంపాదించుకోవడంలో తన అక్క అయిన బ్రౌన్ కూడా సహాయపడింది. మేడం క్యూరీ ఖాళీ సమయంలో మ్యాక్స్ ,ఫిజిక్స్ కెమిస్ట్రీ పుస్తకాలను చదువుకుంటూ ఉండేది. డబ్బు చేతికి అందింది కాబట్టి తను ఫ్రాన్స్ వెళ్ళింది.అక్కడ సార్బాన్ యూనివర్సిటీలో జాయిన్ అయింది. జాయిన్ అవ్వడం అయితే అయింది గానీ, డబ్బు సరిపోవడం లేదు.దీంతో ప్రతిరోజు ఒక్కటీ, బటర్ బ్రెడ్ మాత్రమేతిని సర్దుకునేది.

మేడం క్యూరీ కి అప్పుడప్పుడు అనారోగ్య సమస్యలు కూడా తలెత్తేవి. అయినాచదువును మాత్రం విడిచిపెట్టలేదు.1893లోఫిజిక్స్ లో పీజీ పూర్తి చేసింది. ఆ మరుసటి ఏడాదే మ్యాక్స్ లో కూడా డిగ్రీ సంపాదించి అందర్నీ షాక్ కి గురి చేసింది. మొదట్లో మాగ్నెటిక్ప్రాపర్టీస్ మీద రీసెర్చ్ చేసిందిమన మేడమ్ క్యూరీ.కానీ, తనకు ల్యాబ్ లేకపోవడం కారణంగా ఏరీసెర్చ్ కూడా ముందుకు సాగలేదు. అప్పుడే తన ప్రాణ స్నేహితుడు అయిన, ఫిజిస్ట్రీసర్చ్ గా పేరుగాంచిన'పిరీక్యూర్' ని పరిచయం చేసింది. పిరీక్యూరీ ,మేరీ క్యూరీఇద్దరు కలిపి ఒకే ల్యాబ్ లో పరిశోధనలు చేసేవారు. అక్కడే ఒకరు అంటే ఒకరు ఇష్టపడ్డారు.

1895లోపిరీక్యూరీ ని పెళ్లి చేసుకొని మేరీ క్యూరీ గా మారిపోయింది. పెళ్లి చేసుకున్నాక ఇద్దరు వేరే వేరే సబ్జెక్టు పై రీసెర్చ్ చేసేవారు. మేడం క్యూరీ కియురేనియం మీద రీసెర్చ్ చేయాలనిఉండేది. అందుకే దాని మీదే ఏళ్ల తరబడి పరిశోధనలు చేసింది. పరిస్థితులు ఎలా ఉన్నా యురేనియం రేస్ నిలకడగా ఉంటాయని నిరూపించింది. ఇంక వాటికి అటామిక్ స్ట్రక్చరాసి అటామిక్ఫిజిక్స్ ని ఒక ఊపు ఊపింది మన మేడమ్ క్యూరీ. రేడియో ఆక్టివిటీ అనే పదాన్ని అని కూడా ప్రపంచానికి పరిచయం చేసింది మన మేడమ్ క్యూరీ.

ఇక అప్పుడే1897లోమేరికీపిరీకీఒక్కకూతురుపుట్టింది. మేరీ క్యూరీ పరిశోధనలకు మంచి పేరు రావడంతో కూరీ తన పనిని వదిలేసి మేరీకీ సహకరించాడు. అప్పుడే1898 లో సరికొత్త రేడియో ధార్మిక పదార్థాన్ని కనుగొన్నారు.అదీ Polonium తమ దేశానికి గుర్తుగా ఆ పేరు పెట్టారు. ఇక అదే పిచ్ బ్లెన్ నుండిరేడియంని కనిపెట్టారు. యూనిక్క్లిక్ ఎలిమెంట్ అని ప్యూర్ రేడియం మనీచేసి చూపించారు.ఇక అటమ్ ఫిజిక్స్ అంతా ఇక మేడం క్యూరీ చుట్టూనే తిరిగింది.1903లోభర్త తో పాటు మరో సైంటిస్ట్బ్యాండీతో కలిపి నోబెల్ ప్రైజ్ అందుకున్నారు.ఆమెకు వచ్చిన నోబెల్ మని మొత్తం పరిశోధన కోసమే ఉపయోగించింది. అప్పుడే మేడం క్యూరీ కి మరో కూతురు జన్మించింది.

ప్రపంచ వ్యాప్తంగా పేరు వచ్చి రీసెర్చ్ నుముందుకు తీసుకెళ్తాం అనుకుంటుఉండగానే పిరీక్యూరీ యాక్సిడెంట్లో చనిపోయారు. మొదట్లో కొంచెం ఇబ్బంది పడిన తరువాత తన రీసెర్చ్ ను కొనసాగించారు మేడం క్యూరీ.అప్పుడేతన స్టూడెంట్ గా చేసిన సర్బర్ లోనే మొదటి మహిళా ప్రొఫెసర్ గా చేరి రికార్డ్ సృష్టించారు మేడం క్యూరీ.ఆతరువాతరేడియం, పోలేనియాలంపైకెమిస్ట్రీ విభాగంలో నోబెల్ ప్రైజ్ పొందారు ఆమె. ఈ క్రమంలో తన భర్త మేధాశక్తి కూడా ఉంది అని చెప్పి ఆనందంగా అవార్డు అందుకున్నారు మేడం క్యూరీ.

ఒక్కవైపురీసెట్ చేస్తున్న సమయంలోనేఆర్థిక వనరులుముంచించుకుపోయాయి.అప్పుడే మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది.ఫ్రీసెన్స్ కోసంఫటిపుల్ మిషన్స్ తయారు చేయడమే కాకుండా ఎలా వాడాలో కూడా ఆమె నేర్పారు. దానికి “లిటిల్ క్యూరీ”అని పేరు పెట్టారు.ఆతరువాత ఎన్నో ఏళ్లు రీసెర్చ్ లు చేశారు. రేడియో ధార్మిక పరిశోధన కోసం ఆమెతన పేరును వాడుకుంది. దేశ దేశాలు తిరిగి నిధులను సేకరించారు.

అమెరికాలో1925-1929 సంవత్సరంలోఇనిస్ట్యూట్ పెట్టాలనుకున్నారు.ఆతరువాతఎన్నో ఏళ్లు రీసెర్చ్ చేశారుఅయితే రేడియోధార్మిక పదార్థాలను ట్యూబుల్లో పెట్టి పోటు జేబులో వేసుకునేవారు. ఆమెశరీరం రేడియేషన్కు గురైంది.దీంతో ఆమెకు ట్రీట్మెంట్ అందించిన కోలుకోలేక పోయారు.1934 లో మేడం క్యూరీ ప్రపంచానికి అటామిక్ ఫిజిక్స్ ను అందించి కన్నుమూశారు.

అయితే జీవితంలో ఎన్నో అవార్డులు పేరు ప్రత్యర్థులుగాంచిన మేడమ్ క్యూరీ. తన తర్వాత జనరేషన్ ని కూడా సైన్స్ కే అంకితం ఇచ్చారు తన కూతురు అయిన ఇరణ్ జ్యూలిన్ క్యూరీ ని కూడా తల్లి అడుగుజాడల్లోనే నడిచింది. “మేడం క్యూరీలాగా ప్రతి ఆడపిల్ల తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాల”ని కోరుకుంటున్నాను.

## గుడిసెలో కాలిన పేగు వాసన - బోయి భీమన్న

**డా.జి.వెంకట రమణ, తెలుగు శాఖాధ్యక్షులు**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం ఏలూరు జిల్లా,ఆంధ్ర ప్రదేశ్.**

సామాజిక చైతన్యాన్ని ఆశించి రచనలు చేసి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి, రచయిత ఈ బోయి భీమన్న. మారుమూల పల్లెలో దళిత పాలేరు ఇంట పుట్టి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, పద్మ భూషణ్ తో పాటు లెక్కకు మిక్కిలిగా గౌరవ, సన్మానాలందుకున్న కవి, బోయి భీమన్న. పేదరికంతో పాటు, అంటరానితనం వంటి దురాచారాలు చిన్నప్పటినుండి భీమన్నకు అనుభవమే. సహజంగానే అతను వీటిని నిరసించాడు. అంబేద్కర్ వ్రాసిన కులనిర్మూలన పుస్తకాన్ని తెలుగులోకి తర్జుమా చేశాడు.

బోయి భీమన్న 1911 సెప్టెంబరు 19 న తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురు గ్రామంలో ఓ హరిజన కుటుంబంలో పుట్టాడు. నాగమ్మ,పుల్లయ్య ఇతని తల్లిదండ్రులు.వీరికి పంచపాండవుల వలె ఐదుగురు మగపిల్లలు,ఒక ఆడపిల్ల జన్మించారు.పుల్లయ్య తన మగపిల్లలకు వరుసగా ధర్మరాజు,భీమన్న,అర్జునుడు, నకులుడు, సహదేవుడు అనే పేర్లు పెట్టాడు. భీమన్న 1935లో బి.ఎ. పరీక్షలో ఉత్తీర్ణుడై 1937లో బి.ఇడి. పూర్తి చేశాడు. గుడిసెలు కాలిపోతున్నాయ్ గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు వరించింది. 2001లో భార త ప్రభుత్వం భీమన్నను పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. 2005 డిసెంబరు 16న హైదరాబాద్లో తుదిశ్వాస విడిచారు.

బోయి భీమన్న సుమారు 70 పుస్తకాలు రాశాడు. పద్య, గేయ, వచన రచనలతో పాటు, నాటకాలను కూడా వ్రాశాడు. వివిధ పుస్తకాలకు వ్రాసుకున్న పీఠికల్లో పరిశోధనాత్మక దృష్టి కనిపిస్తుంది. వాటిలో కొన్నేవో కొత్తప్రతిపాదనల్ని, కొత్త సిద్ధాంతాల్నీ చెప్తున్నట్లుంటుంది. ఆకాశవాణిలో ప్రసారం కోసం అనేక భావగీతాల్ని వ్రాశాడు. వీటన్నింటితో పాటు అంబేడ్కర్ వ్రాసిన కొన్ని రచనల్ని తెలుగులోకి అనువదించడంతో పాటు, ఆయన జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని కీర్తిస్తూ రాశాడు. వీరు వ్రాసిన 'జయ జయ జయ అంబేద్కర!' దళితులకు జాతీయగేయమై నేటికీ ఊరూరా ప్రార్థనా గీతంగా మార్మోగుతోందని డా.దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. 'జాతీయ కవి బోయి భీమన్న' పేరుతో 2011 ఫిబ్రవరి 28వతేదీన సూర్య దినపత్రిక సాహిత్య అనుబంధంలో డా.దార్ల వెంకటేశ్వరరావుగారు ఒక వ్యాసాన్ని రాస్తూ ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఆ వ్యాసంలోని భాగాల్ని గమనిస్తే, బోయి భీమన్నగారి వ్యక్తిత్వం, సాహిత్య దృక్పథం స్పష్టమవుతుంది.

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు డా. బోయి భీమన్న పేరుతో ఒక సాహిత్య పీఠాన్ని ఏర్పాటు చేసి, వీరి రచనలన్నింటినీ ప్రచురిస్తున్నారు. నిజానికివన్నీ విశ్లేషిస్తే గాని, భీమన్న సమగ్ర సాహిత్య దృక్పథం స్పష్టం కాదు. ఈయనే కాదు, ఏ రచయిత దృక్పథాన్నైనా అంచనా వేయాలంటే, వివిధ పరిణామాలుగా సాగిన రచనలన్నింటినీ స్పృశించగలిగినపుడే ఇది సాధ్యమవుతుంది. అలా కాకుండా, దళిత పదాన్ని ప్రయోగించలేదనీ, దాన్ని వ్యతిరేకించాడనీ, భారతదేశంలో కులం లేదన్నాడనీ, ఆయన వర్గాన్నే సమర్థించాడనీ, కులం గురించి వ్రాయలేదనీ వక్రీకరించే వాళ్లని చూసిన తర్వాత ఆయన సాహిత్యదృక్పథాన్ని విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉందనిపిస్తుంది.ఇప్పటికే అనేకమంది భీమన్న రచనలపై పరిశోధనలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా జాతీయ సదస్సులు జరుగు తున్నాయి. వీటన్నింటికీ ఒక మార్గదర్శనాన్ని కల్గించిన గ్రంథం ఒకటి ఉంది. అది హైమావతి చక్కని కథనాత్మక శైలిలో వ్రాసిన "పాలేరు నుండి పద్మశ్రీ వరకు బోయిభీమన్న" గ్రంథం. ఇది వీరి సాహిత్య దృక్పథాన్ని తెలిపే చుక్కానిలాంటిది. దానిలోని సూచనల్ని గమనిస్తే, ఆయన వ్రాసిన రచనల్లో పరిశోధకులకు, విమర్శకులకు తమదైన విశ్లేషణకు ప్రేరణ దొరుకుతుంది.

భారతదేశంలోని 'భిన్నత్వంలోని ఏకత్వం' లాగే, భీమన్న రచనల్లోనూ ఆ లక్షణం కనిపిస్తుందనీ, ఆయన కుల, మతాల కంటే మానవత్వాన్నే ఆశించిన జాతీయవాది అనీ ఆ గ్రంథం ప్రతిపాదిస్తుంది. భారతజాతీయదృక్పథంలో అంతర్భాగంగా ప్రవహించే హిందూమతంలో కులాన్ని ప్రత్యేకంగా విశ్లేషించు కోవాలి. అంబేద్కర్ విశ్లేషించిందీ, భీమన్న వ్రాసిందీ అదే! తన జీవితాంతం ఆయన జాతీయవాదిగానే ఉన్నాడు. బోయి భీమన్నకు జాతీయతలో తాను పుట్టి పెరిగిన దేశీయ వాస్తవికతకు అనుగుణంగా ఉంటూనే, ఆత్మగౌరవంతో జీవించాలనే ఆకాంక్ష ఉంటుంది.

ఒకప్పుడు 'బ్రాహ్మణ' శబ్దాన్ని చదువుకున్నవాళ్ళనీ, ఆలోచనాపరుల్నీ సూచించడానికి ప్రయోగించారు. సామాజిక నిర్మాణంలో చాతుర్వర్ణ వ్యవస్థలోకి చేరిన తర్వాత కుల సూచికగా మారిపోయింది. తమ తెలివితేటలతో ఆధిపత్యంలో ఉన్న వాళ్ళు, క్రమేపీ ఒక వర్గంగా తయారయ్యారు. ఈ ఆలోచనాపరులు ఒక క్రమబద్ధమైన జీవన విధానాన్ని మతమని ప్రబోధిస్తూనే, ఆచార, వ్యవహారాల పేరుతో, కర్మ సిద్ధాంతం వైపు నడిపించుకొనిపోయిన హిందూమతం పైనే డా. అంబేద్కర్ ముందుగా తన దృష్టిని కేంద్రీకరించాడు. కొన్ని

వందలసంవత్సరాలుగా పాతుకుపోయిన హిందూమతంతో అవినాభావసంబంధాన్ని కలిగి ఉన్న వాళ్ళు, తమకు బోధించిన ధర్మశాస్త్రాల వల్ల మానసికంగా, అస్పృశ్యులుగా ఉండిపోవడానికైనా సిద్ధపడతారు.

పురాణేతిహాసాలు, సాంప్రదాయ సాహిత్యాల పేరుతో పాలకవర్గాలతో 'ఆలోచనాపరులు' కలిసి కొనసాగించిన కుట్ర ఫలితంగా, నేటికీ కులాధిపత్య సాహిత్యమే ఉత్తమసాహిత్యంగా కొనసాగిపోతోంది. దురదృష్టమేమిటంటే, నాటిభావజాలాన్ని నేటికీ కొనసాగించడాన్ని ఆ భావజాలం వల్ల నష్టపోయిన, ఇంకా నష్టపోతున్న వాళ్ళు వ్యతిరేకిస్తుంటే, నాటి ఆధిపత్య భావజాలానికి ప్రతినిధుల్లా వాటిని సమర్థించేవాళ్ళు కొంతమంది తయారయ్యారు. అందుకనే తన ప్రజలంతా దేని వల్లనైతే మోసపోతున్నారో, దాన్నుండి రక్షించుకోవడానికి సామాజిక ఉద్యమాన్ని నడిపే బాటలో పయనించిన వాడు అంబేద్కర్. అలాంటి ఆశయాన్నే సాహిత్యంలో కొనసాగించిన రచయిత బోయి భీమన్న కూడా!

డా. బోయి భీమన్న సమగ్రసాహిత్యం పేరుతో మొదటి సంపుటిని తెలుగు విశ్వవిద్యాలయం వారు ఇటీవలే విడుదల చేశారు. దీనిలో 'పాటలలో అంబేద్కర్' (పుటలు : 306– 462 ) ఉంది. దీనిలో అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని, భావజాలాన్ని వర్ణించిన 118 పాటలు ఉన్నాయి. దీనిలోనే భీమన్న అనేక పాటల్లో దళిత పదాన్ని ప్రయోగించాడు. కానీ, దళిత పదాన్ని వాడడం ఇష్టం లేదని ఆయన తన చివరి రోజుల్లో ప్రకటించాడు. దానికి అనేక కారణాలున్నాయి.దాన్ని మరోసారి చర్చించుకుందాం.'దళిత జనులకంబేద్కరు, ధర్మమె మతమన్నాడు, బౌద్ధధర్మమొకటేరా, భారతీయమన్నాడు' అని ఒక చోట, 'దళితులనుద్ధరించని ధర్మం కుంటిదంటూ..' ఒక పాటకు దళిత పదాన్ని శీర్షికలోనే పెట్టిమరీ మరోచోట వ్రాశాడు. దళితుల్ని ఈయన అవర్ణులు, పంచములు, హరిజనులనే పేర్లతో వర్ణించడం కనిపిస్తుంది. కులనిర్మూలనను బలంగా వ్యతిరేకించిన నాటకం పాలేరు. 1988 నాటికి పాలేరు నాటకానికి ఏభై యేళ్ళైందని రచయితే చెప్పుకున్నాడు. అంటే, ఆ నాటకం 1938లో వ్రాసినట్లు స్పష్టమవుతుంది.

భీమన్న రాసిన **'పాలేరు'** నాటకంలో వెంకన్న, వనబాలల ప్రేమకథలోను, 1959లో వ్రాసిన 'రాగవాసిష్ఠం' నాటకంలో గల అరుంధతి, వశిష్ఠుల ప్రణయ గాథలోను, మరికొన్ని రచనల్లోను కులాంతర వివాహాల పేరుతో కులనిర్మూలన అవకాశాల్ని చర్చించాడు. సమాజంలో కులం వల్ల గౌరవం పొందుతున్న కుటుంబం నుండి వచ్చిన వనబాల, కులం వల్ల సమాజంలో అవమానాలకు గురౌతున్న వెంకన్న పరస్పరం ప్రేమించుకుంటారు.

పాలేరుగా పనిచేయాల్సిన వాడు, అగ్రకులంగా గౌరవమర్యాదల్ని పొందుతున్న అమ్మా యిని పెళ్ళి చేసుకోవాలంటే, ఎన్ని బాధలకు గురికావాల్సివస్తుందో, అన్నింటినీ అగ్రకుల, భూస్వామి కుబేరయ్య వల్ల పాలేరు వెంకన్న ఎదుర్కొంటాడు. చివరికి 'ఉపకారి' మాస్టారు సహాయంతో చదువుకుని, వెంకటే శ్వరరావుగా గౌరవం పొంది, డిప్యూటీ కలెక్టరుగా ఉన్నతోద్యోగం సాధిస్తాడు. ఉద్యోగిగా తన గ్రామానికే వచ్చి, భూస్వాముల దురాగతాలను చట్టబద్ధంగా అడ్డుకుంటాడు. అస్పృశ్యతను పాటించే వాళ్ళనీ, ప్రోత్సహించేవాళ్ళనీ నిరోధిస్తాడు. ప్రజాస్వామ్యబద్ధంగా దళితులు తమ హక్కుల్ని సాధించుకోవాలనే అంబేద్కర్ ఆశయాన్ని దీని ద్వారా ప్రేరేపించాడు.

సమాజంలోని వాళ్ళంతా చెడ్డవాళ్ళే కాదనీ, మంచివాళ్ళూ ఉంటారనేది భీమన్న సాహిత్యంలో కనిపించే ఒక విశిష్ట గుణం. ఈ పాలేరు నాటకంలో వనబాల కూడా అగ్రవర్ణానికి చెందిన కుంటుంబం నుండే వచ్చినా, సంకుచిత మూర్ఖ కులతత్వ వాదులు లేని వాళ్ళూ ఉంటారనే మరో పార్శ్వాన్ని కూడా చూపారు. వెంకన్న తండ్రి పుల్లయ్య తన తండ్రి బాటలోనే తానూ పయనించి, తన కొడుకునీ పాలేరుతనానికి పంపుతాడు. అలాంటి సేవ చేయడానికే తాము

జన్మించామనే భ్రమను కల్పించి, కొన్ని తరాలుగా కర్మసిద్ధాంతం పేరుతో దళితుల్ని అగ్రవర్ణభూస్వాములు వంచించిన తీరుతెన్నుల్ని ఈ నాటకం ద్వారా వివరించారు.

నిజజీవితంలో అటు అంబేద్కర్, ఇటు భీమన్న ఇరువురి జీవితాల్నీ పాలేరు నాటకం స్ఫురింపజేసేటట్లుంది. ఇరువురూ కులం వల్ల అనేక అవమానాల్ని ఎదుర్కొన్నవాళ్ళే. ఇరువురూ చదువుకోవడం వల్లనే అనేకమంది దళితులకి ఆదర్శం కాగలిగారు. యాదృచ్ఛికంగా ఇరువురూ కులాంతర వివాహాలనే చేసుకున్నారు. తాము చెప్పిన వాటిని నిజజీవితంలో ఆచరించి చూపి మరీ ఆదర్శవంతులయ్యారు. రాగవాసిష్ఠంలో అరుంధతీదేవి మాహాత్మ్యాన్ని వివరించడానికి, పురాణేతిహాసాల్లోని కులాంతర వివాహాల్ని సృజనీకరణ ప్రతిభతో భారత జాతీయ దృక్పథాన్ని ప్రదర్శించారు. దీనికి ఆర్య ద్రావిడ వాదాల్ని కూడా నాటకంలో అంతర్భాగం చేశారు.

సనాతన సాంప్రదాయవాది భావాల్ని 'ప్రాచీనుడు' అనే పాత్ర ద్వారా వర్ణించారు. నిష్కళంకమైన ప్రేమకు సాంప్రదాయం ఎలా అడ్డంకిగా మారుతుందో వివరిస్తూనే, ఆ ప్రేమలో నిజాయితీ ఉంటే, అన్నింటినీ జయిస్తుందని నిరూపించారు. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు తోడ్పడతాయని చెప్పినట్లే, తర్వాత వాళ్ళకు పుట్టే పిల్లల సామాజిక స్థితి గతుల్ని చర్చించవలసిన అవసరం ఉంది. నేడు కులాంతర వివాహాలు జరిగినా, మళ్ళీ తండ్రిది గానీ, తల్లిదిగాని కుల గుర్తింపేవస్తే, కులనిర్మూలన జరిగినట్లెలా అవుతుందో ఆలోచించాల్సిందే!

'గుడిసెలు కాలిపోతున్నై' (1973) కావ్యంలో ఏడాది కోసారి దళితుల గుడిసెలెందుకు కాలిపోతున్నాయో, మరలా కొత్తగుడిసెలు మాత్రమే ఎందుకు వస్తున్నాయో ఓట్లకోసం వచ్చేవారిని నిలదీసే చైతన్యం దళితుల్లో కలగాలనే ఆశయం కనిపిస్తుంది. చీమలను శ్రామిక దళితులకు, పాములను కులదోపిడీదారులకు ప్రతీకలుగా చేసి దానిలో వర్ణించారు. దళితుల మధ్య ఉండాల్సిన సమైక్యత ప్రబోధిస్తారు. 'కూలిరాజు'(1946) నాటకంలో కులంతో పాటు ఆర్థికాంశాల్ని కూడా స్పర్శించారు.'ధర్మం కోసం పోరాటం'లో బహుజనులంతా రాజ్యాధికారదిశగా పయనించడానికి సూచనలు చేశారు.వాల్మీకి,వేదవ్యాసుడు,ధర్మవ్యాధుడు మొదలైనవాళ్ళు దళితులేనని వాదిస్తూ, వాళ్ళు వ్రాసిన భారత,రామాయణ,భాగవతాలు తమవేనని చెప్పడంలో భీమన్న దృక్పథాన్ని లోతుగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.

హింసావాదానికి భీమన్న వ్యతిరేకి. దళితులందరూ శ్రామికులనే వారిని భీమన్న వ్యతిరేకించారు. కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి, కులం, వర్గం వేరని వాదించిన కోనాడ సూర్యప్రకాశరావుకి పాలేరు నాటకాన్ని అంకితమిచ్చాడు. భీమన్న రచనల గురించి మాట్లాడుతున్న వాళ్ళు మూడు ప్రధానాంశాల్ని గుర్తించాలి. ఆర్యఅనార్య సిద్ధాంతాన్ని అంబేద్కర్ ఆలోచనతోనే 'రాగవాసిష్ఠం' లాంటి నాటకాన్ని వ్రాశాడు. రెండవది, వర్ణం విషయంలో భారతదేశంలో కులమనే అవగాహన చేసుకోవాలి. ఇది ప్రపంచ దేశాలన్నింటికీ సమన్వయించినప్పుడు కుదరదు. దీన్ని కూడా అంబేద్కర్ ఆంత్రోపాలజీ, సామాజిక శాస్త్రాల్ని ఆధారంగా చేసుకుని చెప్పిన సిద్ధాంతమే. దీన్నే భీమన్న కూడా తన రచనల్లో సమన్వయించాడు.

పాలేరు నాటకానికి వ్రాసిన ముందుమాటలో భీమన్న స్పష్టంగానే వర్గం, కులం పట్ల తన అభిప్రాయాల్ని ప్రకటించాడు. 'భారత్‌లో వర్గపద్ధతి లేదు. వర్ణవ్యవస్థ అంటే కుల వ్యవస్థ వుంది. ఇక్కడ కూలీలంతా అభ్యుదయం సాధించాలంటే ముందుగా అంటరానితనాన్ని తొలగించాలి' అన్నాడు. వర్గపోరాటాలు జరుగుతున్న తీరుని విమర్శిస్తూ 'నాయకులంతా దేశీయ స్థితిగతులను గుర్తించకుండా ప్రపంచ కార్మిక దృష్టిమాత్రమే కలిగిన ధనిక

సవర్ణులు' అని ప్రకటించాడు. ఇంత స్పష్టంగా కులనిర్మూలనను ఆశించిన భీమన్న సాహిత్యాన్ని వివిధ జాతీయసదస్సుల్లో కులం లేదన్నారని వక్రీకరిస్తున్నారు. మూడవది వర్ణాంతవివాహాల వల్ల కులనిర్మూన జరగడాన్ని ఆకాంక్షించారు. ఈ విషయాలన్నీ బాధ్యతగల సాహితీవేత్తలు గుర్తించాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ భావజాలానికి సాహిత్య ప్రతిఫలమే భీమన్న సాహిత్యమని గుర్తించాల్సి ఉందని డా.దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించింది నూటికి నూరుశాతం నిజమనితెలుస్తుంది.

కవితలు

- అనాది కొసనుంచి అనంతతత్త్వంలోకి
- రాగవైశాఖి
- రాభీలు (కవితా సంకలనం).
- **'గుడిసెలు కూలిపోతున్నై'** కవితాసంపుటి 1975 (కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది).
- భీమన్న ఉగాదులు
- భీమన్న కావ్యకుసుమాలు
- మోక్షం నా జన్మహక్కు
- చివరిమెట్టుమీద శివుడు
- కూలీ శతకం
- రాగోదయం
- అకాండతాండవం
- గిల్లిచెబుతున్నా
- మధుబాల
- మధుగీత
- దీపసభ

**నాటకాలు**

- పాలేరు, నాటకం – 1938
- కూలిరాజు
- అసూయ
- ప్రగతి
- పడిపోతున్న గోడలు
- రాగవాసిష్ఠం
- ఆదికవి వాల్మీకి
- వేదవ్యాసుడు
- ధర్మవ్యాధుడు
- బాలయోగి
- చిత్రకళా ప్రదర్శనం (నాటికల సంపుటి)
- నవ జీవన్ పత్రిక
- చండాలిక (ఠాగూర్ రచించిన 'చండాలిక' నాటికకు అనువాదము)

**వచన రచనలు**

- ఏకపద్యోపాఖ్యానం
- ఇదిగో ఇదీ భగవద్గీత
- జన్మాంతరవైరం
- పురాణాలలో హరి–గిరిజన మనీషులు
- ధర్మం కోసం పోరాటం
- అంబేద్కరిజం
- అంబేత్కరమతం
- జానపదుని జాబులు

**పురస్కారాలు**

- ఆంధ్రవిశ్వకళాపరిషత్ వారిచేత కళాప్రపూర్ణ 1971
- పద్మశ్రీ పురస్కారం – 1973
- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు– 1975
- కాశీ విద్యాపీఠం గౌరవ డాక్టరేట్ – 1976
- పద్మ భూషణ్ పురస్కారం – 2001
- నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్
- 1991లో తెలుగువిశ్వవిద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం
- తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు – 2004

**బోయి భీమన్న సాహిత్య పీఠం :**

భీమన్న సాహిత్య పీఠం హైద్రాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించబడుతుంది.

**2014 పురస్కార గ్రహీతలు**

భీమన్న 104వ జయంత్యుత్సవంలో భాగంగా 2014 సాహిత్య పురస్కారాల ప్రదానం సెప్టెంబరు 19న తెలుగు విశ్వవిద్యాలయం లోని నందమూరి తారక రామారావు కళామందిరం జరిగింది.

- జీవన సాఫల్య పురస్కారం – సి.నారాయణరెడ్డి (జ్ఞానపీఠ పురస్కార గ్రహీత), 2 లక్షల నగదు, ప్రసంశపత్రం
- పద్య కవితా పురస్కారం – రసరాజు, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం
- గేయ కవితా పురస్కారం – గూడ అంజయ్య, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం
- వచన కవితా పురస్కారం – శీలా వీర్రాజు, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం
- నాటక పురస్కారం – పాటిబండ్ల ఆనందరావు, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం
- కథ నవల పురస్కారం – కేశవరెడ్డి, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం
- అనువాద పురస్కారం – నలిమెల భాస్కర్, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం
- ఉత్తమ రచయిత్రి పురస్కారం – పి. సత్యవతి, లక్ష రూపాయల నగదు, ప్రసంశపత్రం

**ముగింపు:** బోయి భీమన్న సాహితీ,సామాజిక దృక్పథం ఈనాటికీ ఎంతో అవసరం. కులం లేని సమాజం మనుషులు కావాలి. మతం మత్తులోనుంచి జోగుచున్న వాళ్ళకు, కులం కుల్లులో కుళ్ళిపోయిన వారికి ఓ కల్లాద్దాల్లాంటిది, కుసుంపాలు లాంటిది భీమన్న సాహిత్యం.

## వ్యవహారిక భాషకు అడుగు జాడ – గురజాడ

**ఎస్.అలేఖ్య I Bsc.BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –PIN:5341988**

**గురజాడ అప్పారావు** ప్రముఖ తెలుగు రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు. హేతువాది. 19వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు *కవి శేఖర* అనే బిరుదు కూడా ఉంది. గురజాడ అప్పారావు విశాఖ జిల్లా, యస్.రాయవరం లో, మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబరు 21 న, వెంకట రామదాసు, కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు. అతనికి శ్యామలరావు అనే తమ్ముడు ఉన్నాడు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో

పేష్కారుగా, రెవెన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పనిచేసారు. తన పదోవ తరగతివరకు అప్పారావు చీపురుపల్లిలో చదువుకున్నారు. తర్వాత, వారి తండ్రి కాలం చెయ్యటంతో, విజయనగరానికి వచ్చారు. ఇక్కడ చాలా పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొనసాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్. ఆర్. కళాశాల ప్రధానాధ్యాపకులు సి. చంద్రశేఖర శాస్త్రి ఇతన్ని చేరదీసి ఉండడానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్.ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం. ఆర్. ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయునిగా చేరారు. విజయనగరంలో బి.ఏ చదువుతున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అతనుకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణస్నేహితులు. ప్రతి ఏటా గురజాడ జన్మదిన వేడుకను యస్.రాయవరం ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు.

**వివాహం-సంతానం :**

1885లో అప్పారావు అప్పల నరసమ్మగారిని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం – ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు. 1887లో మొదటి కుమార్తె ఓలేటి లక్ష్మి నరసమ్మ జన్మించింది. 1890లో కుమారుడు వెంకట రామదాసు, 1902లో రెండవ కుమార్తె పులిగెడ్డ కొండయ్యమ్మ జన్మించింది.

**ఉద్యోగాలు** : అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయనగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు.వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్ (Indian leisure hour) లో చదివినప్పుడు అందరూ మెచ్చుకున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న *రీస్ అండ్ రోయిట్* ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పారావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పరభాషేనని, తన మాతృభాషలో వారు ఇంకా గొప్పగా వ్రాయగలరని అతడన్నాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా అతనిని ఇదే త్రోవలో ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు.

1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం చేసినప్పుడు, రీవా మహారాణి, అప్పల కొండమాంబ గారికి వ్యక్తిగత కార్యదర్శిగా అప్పారావు నియమితుడయ్యారు. 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరారు. 1886లో డిప్యూటీ కలెక్టరు కార్యాలయంలో హెడ్ క్లర్కు పదవినీ, 1887లో కళాశాలలో అధ్యాపక పదవినీ నిర్వహించారు. 1886లో రాజా వారి ఆస్థానంలో చేరారు. 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యత్వం లభించింది.

**కన్యాశుల్కం** : గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు (కచ్చితమైన సంవత్సరం తెలియ రాలేదు). ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యాశుల్కము, వేశ్యావృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి

కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యాశుల్కము తొలి కూర్పును మహారాజా ఆనందగజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు.

1892లో గురజాడ వారి కన్యాశుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది అని చెప్పవచ్చు. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్యకర్తలను వెదకసాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురుపల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో ప్రకాశిక అన్న పత్రికను మొదలుపెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. అప్పారావు దీన్ని మహారాజా ఆనంద గజపతికి అంకితం ఇచ్చారు. 1909 ఆరోగ్యం కుదుట పడడానికి నీలగిరి కొండల్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కన్యాశుల్కం తిరగ రాసారు. 1910లో రాసిన దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వవిద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్లో నియమించబడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రారంభించారు.

**వ్యవహారిక భాషోద్యమంలో :**

20 వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగపడ్డాయి.

**సాహితీ చరిత్ర** : ఈయన రచనల్లో కన్యాశుల్కం (నాటకం) అగ్రగణ్యమైనది. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ గురజాడ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన అత్యుత్తమమైన రచనలలో ఒకటి. 1892లో ప్రచురించిన మొదటి కూర్పుకు ఎన్నో మార్పులు చేసి 1909లో రెండవ కూర్పును ప్రచురించాడు. వాడుక భాషలో, విజయనగర ప్రాంత యాసలో రాసిన ఈ నాటకం 100 సంవత్సరాల తరువాత కూడా ఈ నాటికీ పాఠకులను అలరిస్తూ ఉంది. ఈ నాటకం కన్నడం, ఫ్రెంచి, రష్యన్, ఇంగ్లీషు (2 సార్లు), తమిళం, హిందీ (2 సార్లు) భాషల్లోకి అనువాదమైంది.

గురజాడ మరణం తరువాత కన్యాశుల్కము పై ఎన్నో వివాదాలు రేగాయి. అది అసలు అతను రాయనేలేదనీ, వేరెవరో రాస్తే, తన పేరు వేసుకున్నారని ఒకటి; అతను ఇంగ్లీషులో రాస్తే, వేరే ఒకాయన దానిని తెలుగు లోకి అనువదించారని మరొకటి, ఇలాగ కొన్ని వివాదాలు రేగాయి. చివరికి ఆ వాదనలన్నీ అసత్యాలని తేలిపోయాయి. ఈ వివాదాలన్నీ గురజాడ మరణం తరువాత వచ్చినవే. ఇన్ని వివాదాల మధ్యా కన్యాశుల్కము కొన్ని వందల ప్రదర్శనలు పూర్తి చేసుకుంది. 100 ప్రదర్శనలు పూర్తి చేసుకున్న మొదటి తెలుగు సాంఘిక నాటకమదే!

**పుత్తడి బొమ్మా పూర్ణమ్మా:**

అనే సుప్రసిద్ధ గేయం అతను రచనల్లో మరొకటి. దీని ఇతివృత్తం కూడా కన్యాశుల్కము దురాచారమే. కరుణ రసాత్మకమైన ఈ గేయ కావ్యంలోని చివరి పద్యం ఇది:

కన్నుల కాంతులు కలువల చేరెను
మేలిమి జేరెను మేని పసల్
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా

**దేశమును ప్రేమించుమన్నా**

అతను రాసిన ప్రముఖ గేయం లోని ఒక భాగం ఇది:

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టవోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్

**ఇతర రచనలు** : సారంగధర (ఇంగ్లీషు పద్య కావ్యం-ఇండియన్ లీజర్ అవర్ (విజయనగరం) లోనూ రీస్ అండ్ రయ్యత్ (బెంగాల్) పత్రిక లోనూ ప్రచురించబడింది) ,పూర్ణమ్మ ,కొండుభట్టీయం ,నీలగిరి పాటలు ,ముత్యాల సరాలు ,కన్యక ,సత్యవ్రతి శతకము ,బిల్హణీయం (అసంపూర్ణం),సుభద్ర ,లంగరెత్తుము ,దించులంగరు ,లవణరాజు కల ,కాసులు ,సౌదామిని (రాయాలనుకున్న నవలకు తొలిరూపం)

**కథానికలు** : దేవుళ్ళారా మీపేరేమిటి? (దేవుడు చేసిన మనుషులు చలనచిత్రం పేరు దీని నుండి గ్రహించిందే), దిద్దుబాటు, మెటిల్డా , సంస్కర్త హృదయం , మతము విమతము.

గురజాడను వ్యతిరేకించినవారు ప్రధానంగా అతను భావాల విషయంలో కొందరు, సాహిత్యపరంగా అతను వాడుక భాష విషయకంగా మరికొందరు వ్యతిరేకించారు. అతను సంస్కరణలను సమర్థిస్తూ, సాంఘికాంశాల విషయంలో అతని అభిప్రాయాలను వ్యతిరేకించినవారు భావాల విషయంలో వ్యతిరేకులు కాగా, గ్రాంథిక భాష సమర్థకులు అతన్ని వాడుక భాష విషయంలో వ్యతిరేకించారు.

## విశ్వ నరుడు - గుర్రం జాషువా

**ఆర్. ఎన్. వి.సాయి సుమతి** I Bsc.BZC **ప్రభుత్వ డిగ్రీ కళాశాల**
**గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్** –PIN:5341988

ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువా.సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించినందు వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు.

అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు.జాషువా గారు 1895 సెప్టెంబర్ 28 న,గుర్రం వీరయ్య ,లింగమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించారు.తల్లిదండ్రులువేరువేరు కులాలకు చెందినవారు తండ్రి యాదవులు, తల్లి మాదిగ. తండ్రి పాస్టర్ గా పనిచేసేవారు. బాల్యంవినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది.చదువుకోడానికి బడిలో చేరిన తర్వాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు.

అయితే జాషువా ఊరుకునే వాడు కాదు తిరగబడే వాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే తిరగబడి వాళ్లను కొట్టాడు. 1910లో మేరీని పెళ్లి చేసుకున్నాడు. మిషనరీ పాఠశాలలో నెలకి మూడు రూపాయల జీతం పై ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్లి 1915-16 లో అక్కడ సినిమా వాచకుడిగా పని చేశాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని.

తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణలతో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాలు పాటు పని చేశాడు. తర్వాత 1928 నుండి 1942 వరకు గుంటూరులోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేశాడు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేశాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమం నిర్మాతగా పనిచేశాడు.

**సాహితీ వ్యవసాయం:**

చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బొమ్మలు గీయడం పాటలు పాడడం చేసేవాడు. బాల్యస్నేహితుడు, తర్వాత కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రిసహచార్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం,రఘువంశం,కుమార సంభవం నేర్చుకున్నాడు. 36 గ్రంథాలు, మరెన్నో కవిత ఖండికలు రాశాడు.

వాటిలో ప్రముఖమైనవి:

**గబ్బిలం** (1941)ఆయన రచనల్లో సర్వోత్తమమైనది.1932లో వచ్చిన **ఫిరదౌసి** మరొక ప్రధాన రచన. 1919లో **రుక్మిణి కళ్యాణం**. 1922లో చిదానంద ప్రభాతం. 1925లో ధ్రువ విజయం, కృష్ణ నాడి, సంసార సాగరం. 1926 లో శివాజీ ప్రబంధం,వీరాబాయి,కృష్ణదేవరాయలు, వేమన యోగేంద్రుడు ,భారతమాత. 1927 లో భారత వీరుడు,సూర్యోదయం,చంద్రోదయం,గిజిగాడు.ఇంకా మరెన్నోరచనలు చేశారు.

జాషువా తన జీవితకాలంలో ఎన్నో బిరుదులు, పురస్కారాలు అందుకున్నాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిల్ల వెంకట శాస్త్రి జాషువా కాలికి గండపెండేరంతొడిగి ఈ కవీశ్వరుని పాదం తాగి నా జన్మ ధన్యం చేసుకున్నాను అన్నాడు. అది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా జాషువా భావించాడు.కవిత విశారద, కవి కోకిల, కవి దిగ్గజ-నవయుగ చక్రవర్తి, మధుర శ్రీనాథ,విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. 1964లో క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వచ్చింది. 1964లో ఆంధ్ర భారత దేశ శాసనమండలి సభ్యునిగా నియమితుడయ్యాడు.1970లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. 1970లో భారత ప్రభుత్వము పద్మభూషణ్ పురస్కారం అందజేసింది.

**పుస్తకాలు:** విశాలాంధ్ర ప్రచురణాలయం 4 సంపుటాల్లో జాషువా రచనలను ప్రచురించింది.

1వ సంపుటం: గబ్బిలం

2వ సంపుటం: స్వప్నకథ, పిరదౌసి, ముంతాజ్ మహల్, కాందిశీకుడు, బాపూజీ, నేతాజీ

3వ సంపుటం : స్వయంవరం, కొత్తలోకం, ,క్రీస్తు చరిత్ర, ముసాఫరులు, నా కథ రెండు భాగాలు, నాగార్జునసాగర్

4వ సంపుటం : ఖండకావ్యాలు.

జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించింది. 1971 జూలై 24న గుంటూరులో గుర్రం జాషువా మరణించాడు.

## మహా స్వప్న జయంతి

**పీతల సత్య I Bsc.BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –PIN:5341988**

వందల సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు సాహిత్యరంగాన్ని అనేక ఏళ్ల పాటు వివిధ రకాల సాహిత్య ప్రక్రియలు శాసించాయి. సాహితీరంగ ప్రారంభంలో సంస్కృత కావ్యాలు ఆ రంగంలో చోటు చేసుకొనగా, అనంతరం తెలుగులో సాహిత్య రచన ప్రారంభమైంది. తొలినాళ్లలో తెలుగులో పద్య సాహిత్యం ఎన్నో దశాబ్దాలపాటు సాహితీరంగాన్ని అలరించింది. ఆ తర్వాత 19వ దశాబ్దిలో వచన కవిత్వం పురుడు పోసుకుంది. ఈ వచన కవిత్వంలోనూ అనేక ప్రక్రియలు ఏళ్లతరబడి సాహిత్యరంగంలో కొనసాగాయి.

భావ కవిత్వం, విప్లవ కవిత్వం వంటివి ఎన్నింటినో ప్రముఖ కవులెందరో తెలుగు సాహిత్యరంగానికి అందించారు. అయితే యావత్ సాహిత్యరంగం ఆశ్చర్యపడేలా, ఆకాశాన్నంటే సముద్ర కెరటంలా తెలుగు సాహిత్యరంగంలో 1960 వ దశకంలో తెలుగు సాహిత్యరంగంలో ప్రవేశించిన 'దిగంబర కవిత్వం' మహాకవి శ్రీశ్రీ వంటి వారిని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. సమాజంలోని అనేక విషయాలను నిర్భయంగా, సూటిగా చెప్పటం, ఎంతటి పరుష పదజాలాన్నైనా ఉపయోగించి చెప్పగలగటం ప్రధాన లక్షణాలుగా ఆవిర్భవించిన ఈ దిగంబర కవిత్వం దాదాపు పెను సంచలనాన్ని సృష్టించిందని చెప్పొచ్చు. ఈ దిగంబర కవిత్వానికి తెలుగు సాహితీవేత్తల్లో ఆరుగురు ప్రాణం పోస్తే అందులో మన జిల్లాకు చెందిన కమ్మిశెట్టి వెంకటేశ్వర రావు ఒకరు, ఆద్యుడని చెప్పవచ్చు. ఆనాడు వారు తాము దిగంబర కవులమని ధైర్యంగా ప్రకటిస్తూ ఈ ప్రాపంచిక ఆచ్ఛాదనల్ని చీల్చుకుని సాహితీరంగానికి కొత్తరక్తాన్ని ఎక్కించటానికి వస్తున్నామని ప్రకటించారు

**దిగంబర కవుల గళాలు..**

దిగంబర కవులు తెలుగు సాహితీరంగంలోకి రాకముందు ఒక దశాబ్దకాలంలోని పరిస్థితులను మహాకవి శ్రీశ్రీ అభ్యుదయ రచయితల సంఘం ఐదవ మహాసభల్లో వివరిస్తూ 'ఎటు తిరిగినా ఏదో నిస్త్రాణ, ఏదో నిస్పృహ, అయిదారేళ్లకు పూర్వం అభ్యుదయ రచయితల సభల్లో పువ్వుల దండల్ని వేయించుకుని పెళ్లికొడుకుల్ని చేయింకొని జయజయధ్వానాల మధ్యన ఊరేగిన మిత్రులు కొందరీనాడు క్షుద్ర ప్రయోజనాల మరీచికల వెంటపడి ఉద్యమ విచిత్రిక దారితీస్తున్నాయి.' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సాహిత్యరంగంలో అటువంటి నిర్లిప్తత ఆవరించిన పరిస్థితులు, సామాజిక, రాజకీయ స్థితిగతులు నానాటికీ దిగజారిపోతూ పతనావస్థకు చేరుకున్న దశలో దిగంబర కవి గళాలు

గొంతువిప్పాయి. సమాజంలో కులతత్వం, మత ప్రాబల్యం, అధికమవుతూ అవినీతి, బంధుప్రీతి, మనిషి స్వప్రయోజనం తప్ప సామాజిక ప్రయోజనాలపై కవులు దృష్టి సారించని అచేతన స్థితిలో వీరు ముందుకొచ్చారు. వీటికి తోడుగా అప్పటికే యువతరాన్ని భ్రష్టు పట్టించే సాహిత్యం, మానసికంగా ఎదగనీయని సినిమాలు, సాహిత్య సంస్థలు, విశ్వవిద్యాలయాలు అన్నీ కలుషితమయ్యాయి.

ఇటువంటి పరిస్థితుల్లో కమ్మిశెట్టి వెంకటేశ్వర రావు, తన మిత్రులు హృషీకేశవరావు, యాదవరెడ్డి, బాదం భాస్కరరెడ్డి, వీరవలి రాఘవాచార్యులు, మన్‌మోహన్ సహాయిలతో కలిసి దిగంబర కవిత్వ శంఖారావాన్ని పూరించారు. తమ సొంత పేర్లతో కవిత్వం రాయకూడదన్నది వారి నియమాల్లో ఒకటి. దీంతో **కమ్మిశెట్టి వెంకటేశ్వర రావు మహాస్వప్నగా అవతరించగా** మిగతావారు నగ్నముని, నిఖిలేశ్వర్, చెరబండరాజు, జ్వాలాముఖి, భైరవయ్యలుగా నామకరణం చేసుకున్నారు. మన జిల్లాలోని లింగసముద్రం గ్రామంలో జన్మించిన మహాస్వప్న తన కవిత్వం ద్వారా ఎన్నో అంశాలను స్పృశించారు, తీవ్రంగా నిలదీసి ప్రశ్నించారు, అన్నిరకాల సాంస్కృతిక ఆరాధనలను ఆక్షేపించారు. తాను ఒకరికి బానిసనన్న సంస్కృతి నుంచి వైదొలగి కలానికి పదును పెట్టారు. ఇందుకోసం వాడవలసిన చోట పరుషపదాలను ఉపయోగించారు. వ్యక్తులు అనాలోచిత విషయాలనుంచి బయటపడేలా ఆయన తన దిగంబర కవిత్వం ద్వారా ప్రయత్నించారు. వీరు తమ తొలిసంపుటిని 1965లో, రెండో సంపుటిని 1966 డిసెంబర్లో, మూడో సంపుటిని 1968 జూన్‌లో వెలువరించారు.

మొదట సంపుటి దిగంబరశకం నగ్ననామ సంవత్సరం ఆశ రుతువులో ఆవిష్కృతమయిందని ప్రకటించడంలోనే వారి ధైర్యం కనిపిస్తుంది. అయితే 1970లో దిగంబరకవులు చెల్లాచెదరయ్యారు. అనంతరం అదేబాటలో తుది శ్వాస వరకు నడిచిన ఏకైక వ్యక్తిగా మహాస్వప్నను పేర్కొనవచ్చు. ఆయన జీవితాంతం దిగంబర కవిత్వానికే అంకితమయ్యారు. ఒక విధ్వంసక సామూహికత నుంచి అంతులేని ఆధ్యాత్మిక ఏకాంతంలోకి మహాస్వప్న ప్రయాణం చేశాడు. 2019 వ సంవత్సరంలో ఆయన మరణించేంత వరకు మిగిలి ఉన్న ఏకైక దిగంబర కవి మహాస్వప్న మాత్రమే.అందుకే ఆయన 'మిగతా వాళ్లను బయటకు వెళ్లగొట్టాను'అని ప్రకటించారు. ఆయన భావుకత విలోమ భావుకత. భీభత్సం ఆయనకు ఇష్టమైన రసం.

మనలో పేరుకుపోయిన వ్యవస్థను కుదిపివేయడానికి, అలవాటైన ఆలోచనలను భగ్నం చేయటానికి దిగంబర కవులు ప్రయత్నిస్తే వారందరిలోకెల్లా నాలుగాకులు ఎక్కువ మహాస్వప్న అని చెప్పొచ్చు. ఒకకాలంలో ఒక ప్రభావశీల పాత్ర నిర్వహించిన వారికి చరిత్రలో ఎప్పుడూ స్థానం ఉంటుంది. అదేవిధంగా ఎప్పుడో ఐదు దశాబ్దాల కిందట దిగంబర కవిత్వం ఆగిపోయినప్పటికీ మహాస్వప్న తెలుగు సాహిత్యరంగంలో తన స్థానాన్ని చిరస్థాయిగా నిలుపుకున్నారు.తన స్వగ్రామంలో సేద్యం చేసుకుంటూనే ఆ చుట్టుపక్కల వారికి సాహిత్యసంపదను పంచేవారు.

# తాపీ ధర్మారావు

పి.ఏంజిల్ I Bsc.BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –PIN:5341988

ఈయన జన్మనామం బండారు ధర్మారావు. ఈయన పూర్వీకులు సైన్యంలో పనిచేశారు. బండారు వంశంలోని లక్ష్మన్న అనే వ్యక్తి సైనికోద్యోగం నుండి తిరిగి వచ్చి తాపీపనిలో స్థిరపడ్డాడు. అందరూ ఆయనను తాపీ లక్ష్మయ్య అని పిలుస్తూ ఉండేవారు. ఆయనకు ఒక కొడుకు. లక్ష్మయ్యకి అప్పన్న అని మనవడు పుట్టాక కొడుకు, కోడలు ఇద్దరూ మరణించారు. దాంతో అప్పన్న శ్రీకాకుళంలో లక్ష్మన్న దగ్గరే పెరిగాడు. లక్ష్మన్నకు మనవడిని బాగా చదివించాలనే కోరిక. కానీ అప్పన్నకు అయిదు సంవత్సరాల వయసులోనే లక్ష్మన్న కూడా మరణించాడు. దాంతో అప్పన్న పోషణ భారమంతా లక్ష్మయ్య భార్యమీద పడింది. అప్పన్నను బళ్ళో చేర్పినపుడు తాపీ లక్ష్మయ్య మనవడు అప్పన్న అని రాశారు. అప్పుడే అతని అసలు ఇంటి పేరైన బండారు మరుగున పడి తాపీ అని మారిపోయింది. అప్పన్న శ్రీకాకుళంలో మెట్రిక్ పూర్తి చేసి మద్రాసులో వైద్యవిద్య నభ్యసించాడు. అప్పన్న మంచి తెలివితేటలతో డాక్టరు పరీక్షలో ఉత్తీర్ణుడై శ్రీకాకుళానికి తిరిగి వచ్చాడు. అప్పన్న భార్య నరసమ్మ. ఈ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుర్లు కలిసి మొత్తం ఐదు మంది సంతానం. వీరిలో రెండవ వాడు ధర్మారావు.

ధర్మారావు 1887 సంవత్సరంలో సెప్టెంబర్19న ప్రస్తుతం ఒరిస్సాలో ఉన్న బెర్హంపూరు (బరంపురం)జన్మించాడు. ఈయనను చిన్నప్పుడు ఢిల్లీరావని కూడా పిలిచేవారు. ఈయన ప్రాథమిక విద్యను విజయనగరం రిప్పన్ స్కూల్లో చదివాడు. చిన్నప్పుడు గణితం బాగా చదివేవాడు. మెట్రిక్యులేషన్ విజయవాడలో, పర్లాకిమిడిలో ఎఫ్.ఏ. వరకు చదువుకొని మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరాడు. పర్లాకిమిడిలో చదివే రోజులలో వ్యవహారిక భాషావేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఈయనకు గురువు. కల్లికోట రాజావారి కళాశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేశాడు. 1910 ప్రాంతంలో కొందరు మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంథమాలను స్థాపించాడు. మిత్రులతో కలిసి ఒక సంఘంగా ఏర్పడి అభ్యుదయ వాదం, ప్రజా సమస్యలపై చర్చలు చేసేవారు. కొద్దిగా చిత్రకళ కూడా నేర్చుకున్న ధర్మారావు మిత్రులు వేసే నాటకాలకు రచన, నిర్వహణ, వేషధారణ మొదలైన పనులన్నీ చేసేవాడు. మ్యాజిక్ కూడా నేర్చుకుని అప్పుడప్పుడూ ప్రదర్శించేవాడు. అమిత బలశాలిగా పేరుగాంచిన కోడి రామ్మూర్తి నాయుడు ఈయనకు వ్యాయామ పంతులు.

ధర్మారావుకు 1904 లో దూరపు బంధువు అయిన అన్నపూర్ణమ్మతో వివాహం జరిగింది. అప్పటికి ఆయన మెట్రిక్ ఉత్తీర్ణుడయ్యాడు. తర్వాత ఎఫ్. ఎ చదవడానికి పర్లాకిమిడి వెళ్ళాడు. అది రాజా గారి పోషణలో నడుస్తున్న కళాశాల. అక్కడే గిడుగు రామ్మూర్తి పంతులు చరిత్ర బోధించేవాడు. ఎఫ్. ఎ చదువు తర్వాత తండ్రి సంపాదన అంతంతమాత్రమే కావడం, అన్న వైద్య విద్య ఇంకా పూర్తి కాకుండా ఉండటం వల్ల ఆయన కొన్ని చిరుద్యోగాలు చేయవలసి వచ్చింది. 1906 లో ఒక సంవత్సరం పాటు టెక్కలి, బరంపురంలో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. ఆర్థిక పరిస్థితి కొంచెం మెరుగయ్యాక రాజమహేంద్రవరంలో చేరడానికి వెళ్ళాడు కానీ అప్పుడే మద్రాసు నుంచి పచ్చయప్ప కళాశాలలో సీటు వచ్చిందని తండ్రి తెలియజేయగా మిత్రుల సలహా మేరకు మద్రాసు వెళ్ళడానికే నిశ్చయించుకున్నాడు. అక్కడ నుంచి 1909 లో బి. ఎ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. మద్రాసు విద్యార్థి దశలో ఉన్నపుడే తమిళ సాహిత్యంపై ఆసక్తి పెంచుకుని శిలప్పదికారం, మణిమేఖలై, కంబ రామాయణం లాంటి పుస్తకాలు అధ్యయనం చేశాడు.

ఇతని తొలి రచన 1911లో ఆంధ్రులకొక మనవి అనే పేరుతో విలువడింది. పత్రికా నిర్వహణలో ఇతనికి మంచి పేరు ఉంది. కొండెగాడు, సమదర్శిని, జనవాణి, కాగడా మొదలైన పత్రికలు ఇతని ప్రతిభకు నిదర్శనాలు. ఇతను 1973 మే 8న మరణించాడు. తెలుగు సినిమా దర్శకులు తాపీ చాణక్య ఇతని కుమారుడు

**జీవితంలో ముఖ్య ఘట్టాలు**

**1887**గంజాం జిల్లా – జననం 19 సెప్టెంబర్ –, బరంపురం

1903 మెట్రిక్ పరీక్షకెళ్ళే యత్నం విఫలం –

1904 విజయ నగరం – మెట్రిక్ పరీక్షలో మొదటి శ్రేణిలో కృతార్థత –

1904 – గురజాడను సుదూరంగా దర్శించడం

1904 .ఎ.ఎఫ్ – పర్లాకిమిడి రాజా కళాశాలలో ప్రవేశం, పర్లాకిమిడి

- ఉమ్మడిరాష్ట్రంగా వున్న రోజుల్లో బొబ్బిలి రాజా వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నప్పుడు– ధర్మారావుగారు ఆయన దగ్గర కార్యదర్శిగా పనిచేశారు.
- ఆంధ్ర రాష్ట్ర పత్రికా రచయితల మహాసభ జరిగినప్పుడు తాపీవారే మొదటి అధ్యక్షులు.
- మాలపిల్ల (1938) సినిమాకు కథ అందించినది – గుడిపాటి వెంకట చలం
- తాపీని గౌరవంగా 'తాతాజీ' అని పిలిచేవారు.

1. ఆంధ్రులకొక మనవి
2. దేవాలయాలపై బూతుబొమ్మలు ఎందుకు? 1936
3. పెళ్ళి దానిపుట్టుపూర్వోత్తరాలు 1960
4. ఇనుపకచ్చడాలు
5. సాహిత్య మొర్మొరాలు
6. రాలూ రప్పలూ
7. మబ్బు తెరలు
8. పాతపాళీ
9. కొత్తపాళీ
10. ఆలిండియా అడుక్కుతినేవాళ్ళ మహాసభ
11. విజయవిలాసం వ్యాఖ్య
12. అక్షరశారద ప్రశంస
13. హృదయోల్లాసము
14. భావప్రకాశిక
15. నల్లిపై కారుణ్యము
16. విలాసార్జునీయము
17. ఘంటాన్యాయము
18. అనా కెరినీనా
19. ద్యోయానము
20. భిక్షాపాత్రము
21. ఆంధ్ర తేజము
22. తప్తాశ్రుకణము

- **శృంగేరి** పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతీ శంకరాచార్యుల వారి నుండి 1926లో ‘ఆంధ్రవిశారద’ బిరుదు,
- చేమకూరి వెంకటకవి రచించిన ‘విజయవిలాసం’ కావ్యానికి చేసిన ‘హృదయోల్లాస వ్యాఖ్య’కు 1971లో కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారము.

## త్రిపురనేని గోపీచంద్

**కె.హేమ లత I BAప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –PIN 5341988**

**త్రిపురనేని గోపీచంద్** (సెప్టెంబర్ 8, 1910 – నవంబర్ 2, 1962) సంపూర్ణ మానవతావాది, తెలుగు రచయిత, హేతువాది, మనో వైజ్ఞానిక సాహితీవేత్త, తెలుగు సినిమా దర్శకుడు.

గోపీచంద్ 1910, సెప్టెంబర్ 8 న కృష్ణా జిల్లా అంగలూరు గ్రామములో త్రిపురనేని రామస్వామి చౌదరి, పున్నాంబలకు జన్మించాడుఈయన తండ్రి కవిరాజు . త్రిపురనేని రామస్వామి గారు హేతువాది సంఘసంస్కర్త.

గోపీచంద్ చిన్నతనములోనే తల్లిని పోగొట్టుకున్నాడుఇంటి పనులతోపా .టు, తండ్రి నాస్తికోద్యమమునకు సహాయము చేయటం లాంటి పనులతో అతని బాల్యం చాలా గడచి పోయింది.

ఈయనకు కొమ్మా నారయ్య గారి పుత్రిక శకుంతలా దేవితో 1932 లో వివాహం జరిగింది, 1933లో బి.ఎ పట్టా పొంది ఆ తర్వాత మద్రాసులో లా డిగ్రీ చదివారు. కొంతకాలం పాటు న్యాయవాదిగా ప్రాక్టీసు పెట్టినా ఆ వృత్తిలో ఇమడలేక పోయాడు. వీరికి ఆరుగురు సంతానం. ముగ్గురు అబ్బాయిలు ముగ్గురు అమాయిలు.ఈయన ఆఖరి కుమారుడు త్రిపురనేని సాయిచంద్ సినీ నటుడు, దర్శకుడు.గోపీచంద్ రచనలలో విలువల మధ్య పోరాటం ముఖ్యముగా చెప్పుకోతగినది. అతని మీద చాలా కాలము వారి నాన్నగారి ప్రభావం ఉండేది. ఆయన మొదట వ్రాసిన చాలా నవలలో మార్క్సిస్టు భావాలు మనకు పూర్తిగా కనిపిస్తాయి.

మొదట్లో కథా సాహిత్యంపై దృష్టి సారించిన ఆయన కొద్దికాలానికి నవలా రంగంవైపు కూడా మళ్ళారు. ఆయన రచనల్లో అసమర్థుని జీవితయాత్ర, పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా మొదలైనవి పేరు గాంచాయి. ఆయన వ్రాసిన *అసమర్థుని జీవయాత్ర* తెలుగులో మొదటి మనో వైజ్ఞానిక నవల. 1963లో *పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా*కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిందిగోపీచంద్ తన జీవితంలో చాలా సంఘర్షణను అనుభవించాడు. అనేక వాదాలతో వివాదపడుతూ, తత్వాలతో దాగుడుమూతలాడుతూ, సంతృప్తిలోనూ అసంతృప్తిలోనూ ఆనందాన్నే అనుభవిస్తూ జీవయాత్ర కొనసాగించాడు.

తన తండ్రినుంచి గోపీచంద్ పొందిన గొప్ప ఆయుధం, ఆస్తి, శక్తి **ఎందుకు?** అన్న ప్రశ్న. అది అతన్ని నిరంతరం పరిణామానికి గురిచేసిన శక్తి. అతనిలోని అరుదైన, అపురూపమైన, నిత్యనూతనమైన అన్వేషణాశీలతకి ఆధారం. **ఎందుకు?** అన్న ప్రశ్నే అతన్ని ఒక జిజ్ఞాసువుగా, తత్వవేత్తగా నిలబెట్టింది. ఈ క్రమంలో అతనిలో చెలరేగిన సంఘర్షణ అతని నవలలన్నింటిలోనూ ప్రతిఫలించింది. ఒక పుస్తకాన్ని ఆయన తండ్రిగారికి అంకితం ఇస్తూ– 'ఎందుకు' అని అడగటం నేర్పిన నాన్నకి అని వ్రాసాడు. అలా నేర్చుకోబట్టే స్వతంత్ర భావాలు గల ఒక గొప్ప రచయిత స్థాయికి ఎదిగాడు.

మార్క్సిజాన్నిఅధ్యనం చేసి 'బీదవాళ్ళంతా ఒక్కటే' , గోడమీద మూడోవాడు , పిరికివాడు వంటి కథలు రాసారు. మార్క్సిజం అంటే ఏమిటి? , పట్టాభి గారి సోషలిజం, సోషలిజం ఉద్యమ చరిత్ర వంటి గ్రంధాలు రాసారు. తరువాత మార్క్సిజంలో లోటుపాటులు గ్రహించి ఎం.ఎన్. రాయ్ గారి నవ్య మానవ వాదం వైపు పయనించారు. రాడికల్ డెమక్రటిక్ పార్టీ కార్యదర్శిగా నవ్య మానవ వాదాన్ని విస్తృతంగా ప్రచారం చేసారు. పార్టీ రహిత నవ్య మానవ సమాజం నిర్మాణం వైపుగా భావ విప్లవం కొరకు సాహిత్య కృషి చేసారు.

గోపీచంద్ నెమ్మదిగా నాస్తిక సిద్ధాంతం నుండి బయటపడి, చివరి రోజులలో తత్వవేత్తలు అనే తాత్విక గ్రంథాన్ని వ్రాయటం జరిగింది. పోస్ట్ చెయ్యని ఉత్తరాలు, అసమర్థుని జీవయాత్ర, మెరుపుల మరకలు – ఈ గ్రంథాలలో కూడా చాలావరకు తాత్విక చింతన కనపడుతుంది.

గోపిచంద్ ఒక చోట ఇలా అంటాడు, "మానవులు జీవనదుల లాగా ఉండాలి కానీ, చైతన్యంలేని చెట్లు, పర్వతాల లాగా ఉండకూడదు". మానవ జీవితం ఒక చైతన్య స్రవంతి. ఎన్నో మలుపులు తిరుగుంది. అలాగే మనం కూడా నిరంతర అన్వేషణలో ఉండాలి. అప్పుడే మనకు సత్యమంటే ఏమిటో తెలుస్తుంది. నిన్న మనం నమ్మింది ఈ

రోజు సత్యం కాదని తెలిసిన వెంటనే దాన్నివదలి మళ్ళీ అన్వేషణ సాగించాలి. ఇదే విషయాన్ని జిడ్డు కృష్ణమూర్తి, చలం కూడా చెప్పారు. జీవితం అంటే నిరంతర అన్వేషణ.

**తెలుగు సినిమాలు**

- చదువుకున్న అమ్మాయిలు (1963) (మాటల రచయిత)
- ధర్మదేవత (1952) (మాటల రచయిత)
- ప్రియురాలు (1952) (కథ, మాటల రచయిత, దర్శకుడు)
- పేరంటాలు (1951) (దర్శకుడు)
- లక్ష్మమ్మ (1950) (దర్శకుడు)
- గృహప్రవేశం (1946) (కథా రచయిత)
- రైతుబిడ్డ (1939) (మాటల రచయిత)
- 8-సెప్టెంబర్-1910 నాడు గోపీచంద్ జన్మించాడు. సుప్రసిద్ధ రచయిత, హేతువాది, సంస్కరణవాది అయిన త్రిపురనేని రామస్వామి ఆయన తండ్రి, తల్లి పున్నమాంబ.
- హేతువాద నాస్తికత్వపు భావజాలాల వాతావరణంలో పెరిగిన గోపీచంద్ పై వాటి ప్రభావం సహజంగానే పడింది. అయితే తరువాతి కాలంలో ఆయన ఆస్తికుడిగా మారాడు.
- 1932 లో వివాహం; 1933లో బి.ఎ పట్టా, ఆ తర్వాత లా డిగ్రీ. కొంతకాలం పాటు న్యాయవాదిగా ప్రాక్టీసు పెట్టినా ఆ వృత్తిలో ఇమడలేక పోయాడు. ఈ దశలో ఆయన కమ్యూనిజం (మార్క్సిజం) పట్ల ఆకర్షితుడయ్యాడు. కానీ అందులోని అరాచకత్వం ఆయనకు నచ్చలేదు.
- ఆ తర్వాత ఎం.ఎన్.రాయ్ మానవతావాదం ఆయన పై గొప్ప ప్రభావాన్ని చూపింది. ఈ కాలంలో ఆయన ఆంధ్రా రాడికల్ డెమొక్రటిక్ పార్టీ కార్యదర్శిగా పనిచేసాడు.
- 1928లోనే **శంబుక వధ** కథ ద్వారా సాహిత్యరంగంలోకి ప్రవేశించిన గోపీచంద్ 1938లో **పట్టాభి గారి సోషలిజం** అన్న పుస్తకాన్ని వెలువరించాడు.
- తొలుత కథా సాహిత్యంలో స్థిరపడ్డ గోపీచంద్ ఆ తర్వాత నవలా సాహిత్యరంగంలోకి అడుగుపెట్టాడు. ఆయన తొలి నవల **పరివర్తనం** (1943). నూతన దృక్పదంతో షుమారు 300 కథలు రాసారు.
- 1939లో చలనచిత్ర రంగంలోకి ప్రవేశించిన గోపీచంద్ దర్శకనిర్మాతగా కొన్ని చిత్రాలను నిర్మించాడు. అయితే వాటివల్ల ఆర్థికంగా చాలా నష్టపోయారు.
- 1953లో ఆంధ్రరాష్ట్ర సమాచార శాఖ డైరెక్టర్ గా, 1956లో సమాచార శాఖ సహాయ డైరెక్టర్ గా పనిచేసాడు.
- 1957-62 వరకు ఆకాశవాణిలో పనిచేసాడు. వారి 'ఉభయకుశలోపరి ' కార్యక్రమం జనరంజకమైనది. కాళిదాసు రచనలన్నిటిని రేడియో రూపకాలుగా రాసారు. వీరు రచించిన అనేక నాటకాలు, నాటికలు శ్రోతలను విశేషంగా ఆకర్షించాయి. ఈ దశలో అరవిందుని భావాల పట్ల విశ్వాసం ఏర్పడడంతో ఆధ్యాత్మికవాదం వైపుకి పయనించాడు.
  - 1962 నవంబర్ 2 నాడు 52 సంవత్సరాల వయస్సులోబహుముఖ ప్రతిభాశాలి అయిన గోపీచంద్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు.
  - 1963లో వీరు రాసిన ***పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా*** 'కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది

నవలలు

- అసమర్థుని జీవయాత్ర
- గడియపడని తలుపులు
- చీకటి గదులు
- పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా
- ప్రేమోపహతులు
- పరివర్తన
- యమపాశం
- శిధిలాలయం

వాస్తవిక రచనలు

- తత్వవేత్తలు
- పోస్టు చేయని ఉత్తరాలు
- మాకూ ఉన్నాయి సొగతాలు

ముగింపు :భారత ప్రభుత్వము 2011 సెప్టెంబరు 8న గోపీచంద్ శతజయంతి సందర్భమున తపాలా బిళ్ళ విడుదల చేసింది అంతకుముందు .1987 వ సంత్సరంలో జరిగిన కవిరాజు త్రిపురనేని శతజయంతి వేడుకలలో త్రిపురనేని రామస్వామి చౌదరి స్మారక తపాళా బిళ్ళను జారీ చేయడం జరిగిందితెలుగు వారిలో తండ్రి ., కొడుకులు ఇద్దరికి తపాల బిళ్ళలు విడుదల చేసిన అరుదైన గౌరవం వీరికి దక్కింది.

## విశ్వనాథ సత్యనారాయణ

**కె.రేణుక I BAప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –HN 5341988**

విశ్వనాథ సత్యనారాయణ (సెప్టెంబర్ 10, 1895 – అక్టోబరు 18, 1976 20వ శతాబ్దపు తెలుగు రచయిత.బిరుదాంకితుడు "కవి సమ్రాట్". అతని రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, ప్రసంగాలు ఉన్నాయి. చరిత్ర, తత్వశాస్త్రం, మతం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుందిఈయన . తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి విద్యార్థివిశ్వనాథ ఆధునిక ., శాస్త్రీయ శైలిలో, సంక్లిష్ట రీతుల్లో రాశారుఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీమద్రామాయణ . (రామాయణం కోరికలు తీర్చే దివ్య వృక్షం) కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు (మత్స్యకన్య పాటలు), నవల వేయిపడగలు అనేక అవార్డులలో .ఉన్నాయి (ది థౌజండ్ హుడ్స్), ఆయన 1971లో పద్మభూషణ్ పురస్కారం, తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు .

20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యంనకు, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యమునకు పెద్ద దిక్కు . అతను కావ్యాలు – చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు అతను పాండిత్యము –, ప్రతిభలు జగమెరిగినవి" అతను మాటలలోనే .*నేను వ్రాసిన పద్యల సంఖ్య , ప్రకటింపబడిన సంఖ్య, సుమారు ఇరువది వేలుండ వచ్చునునేను చింపివేసినవి . ఏబది వేలుండవచ్చును* " అతను వ్రాసిన రచనలన్నీ కలిపితే లక్ష పుటలు ఉండవచ్చును.

విశ్వనాథ *మాట్లాడే వెన్నెముక* అని శ్రీశ్రీ వర్ణించారు. జిసుబ్రహ్మణ్యం .వి. ఇలా చెప్పారు ఆధునికాంధ్ర " – .వచన .జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి కవిత్వం వినా అతను చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు పట్టింది . బంగారం చేయని పట్ట◌ా లేదుగేయం వ్రాసినా ., పద్యం రచించినా, ముక్తం వ్రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో అతనుదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో,

భావంలో, భావనలో, దర్శనంలో,విమర్శనంలో,భాషణంలో, భూషణంలో ఒకవైలక్షణ్యంవెల్లివిరుస్తుంది. మహాకవి గా మనుగడ సాగించడానికి ఉండవలసిన మొదటి లక్షణం ఈ వ్యక్తిత్వం. –1916 లో తో "విశ్వేశ్వర శతకము" జాతీయోద్యమ ప్రభావంతో ఆసమయంలోనే అప్పటి .విశ్వనాథ రచనా ప్రస్థానము ప్రారంభమైనది "ఆంధ్రపౌరుషము" 1920 నాటికే తెలుగులో ప్రసిద్ధ కవిగా గుర్తింపు తెచ్చుకొన్నాడు.

తరువాత విశ్వనాథ రచనా పరంపర పుంఖానుపుంఖాలుగా కొనసాగింది మొత్తానికి .25 పైచిలుకు కావ్యాలు, 6 శతకాలు, 13 గేయకావ్యాలు, 15 నాటకాలు, 58 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శన గ్రంథాలు, మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు అతను .ఇలా తెలుగుభాషకు విశ్వనాథ వందల్లో రచనలందించాడు – .రచనలను కొన్ని ఇతర భాషలలోకి అనువదించారు రేడియో కోసం నాటకాలు, ప్రసంగాలు రూపొందించారు. 1961లో కరీంనగర్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాలుగా పదవీ విరమణ చేసిన తరువాత పూర్తి స్థాయిలో తన సమయాన్ని సాహితీ వ్యాసాంగానికి కేటాయించారు ..

విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవి –ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివితెలుగు తనమన్నా ., తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానంఆంధ్ర పౌరుషం ., ఆంధ్రప్రశస్తి అతను మొదటి రచనలలోనివివిశ్వనాథ రచనలలో అతని . పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి.

తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం (జ్ఞానపీఠ అవార్డు లభించినది తనకు వ్యక్తిగతంగా ఎంతో ఎందరో కవులు వ్రాసినా మళ్ళీ ఎందుకు వ్రాయాలంటే రోజూ తి .తృప్తినిచ్చిందని చెప్పారుంటున్నామని అన్నం తినడం మానివేయడం లేదుగదా అన్నారు.

తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల ను"ఏకవీర" పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చిందిఆ సినిమాకు . సినారాయణరెడ్డి. మాటలు, పాటలు సమకూర్చాడువేయిపడగలు నవలను మాజీ ప్రధాన మంత్రి . పినరసింహారావు.వి. "సహస్రఫణ్‌పేరుతో హిందీ " లోకి అనువదించారుభారతీయ సంస్కృతి ., ఆచారం, విశేషాలు, మధ్య తరగతి జీవన విధానాలు ఈ నవలలో విశేషంగా చూపబడ్డాయికోకిలమ్మ పెళ్ళి ., కిన్నెరసాని పాటలు ఆకట్టుకొనే వ్యావహారిక యువతరాన్ని (ఆనాటి) విశ్వనాథ నవలలలో పురాణవైర గ్రంథమాల క్రింద వచ్చిన .భాషలో వ్రాశారు12 నవలలు మహాభారతానంతర పూర్వయుగ భారతదేశ చరిత్రను మరొకవిధంగా చూపుతాయిఅయితే వీటిలో ప్రతి నవలా ఉత్సుకతతో నిండిన కథ ., అనితరమైన అతను శైలి, విశేషమైన పాత్రలతో పాఠకులను ఆకట్టుకొంటాయి.

విశ్వనాథ సత్యనారాయణ రచనలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

**నవలా సాహిత్యం**

- వేయిపడగలు
- స్వర్గానికి నిచ్చెనలు
- చెలియలికట్ట

ప్రళయనాయుడు

హాహాహూహూ

మ్రోయు తుమ్మెద

- ఏకవీర
- తెఅచిరాజు
- మాబాబు
- జేబుదొంగలు
- వీరవల్లడు
- వల్లభమంత్రి
- విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు
- పులుల సత్యాగ్రహము
- దేవతల యుద్ధము
- పునర్జన్మ
- పరీక్ష
- నందిగ్రామ రాజ్యం
- బాణావతి
- అంతరాత్మ
- గంగూలీ ప్రేమకథ
- ఆఱునదులు
- చందవోలు రాణి

సముద్రపు దిబ్బ

దమయంతీ స్వయంవరము

నీల పెండ్లి

శార్వరి నుండి శార్వరి దాక

కుణాలుని శాపము

ధర్మచక్రము

కడిమిచెట్టు

వీరపూజ

స్నేహఫలము

బద్దన్న సేనాని

నేపాళ రాజవంశ నవలలు (ఆరు నవలలు)

దిండు క్రింది పోకచెక్క

చిట్లీచిట్లని గాజులు

సౌదామిని

లలితాపట్టణపు రాణి

దంతపు దువ్వెన

దూతమేఘము

పద్య కావ్యాలు

- శ్రీమద్రామాయణ
- కల్పవృక్షము (6 కాండములు)
- ఆంధ్రప్రశస్తి
- ఆంధ్రపౌరుషము
- విశ్వనాథ మధ్యాక్కఱలు
- ఋతు సంహారము
- శ్రీకుమారాభ్యుదయము
- గిరికుమారుని ప్రేమగీతాలు
- గోపాలోదాహరణము
- గోపికాగీతలు
- భ్రమరగీతలు

ఝాన్సీరాణి

ప్రద్యుమ్నోదయము

రురుచరిత్రము

వరలక్ష్మీ త్రిశతి

దేవీ త్రిశతి (సంస్కృతం)

విశ్వనాథ పంచశతి

వేణీభంగము

శశిదూతము

శృంగారవీధి

నాటకములు

- అమృతశర్మిష్ఠమ్ (సంస్కృతం)
- గుప్తపాశుపతమ్ (సంస్కృతం)

కావ్యవేద హరిశ్చంద్ర

తల్లిలేని పిల్ల

- గుప్తపాశుపతము త్రిశూలము
- అంతా నాటకమే నర్తనశాల
- అనార్కలీ ప్రవాహం

విమర్శలు

- అల్లసానివారి అల్లిక జిగిబిగి నన్నయగారి ప్రసన్న కథాకలితార్థయుక్తి
- ఒకనాడు నాచన సోమన్న విశ్వనాథ సాహిత్యోపన్యాసములు
- కావ్య పరీమళము శాకుంతలము యొక్క అభిజ్ఞానత
- కావ్యానందము సాహిత్య సురభి

శతక సాహిత్యం

- విశ్వేశ్వర శతకము కులస్వామి శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు)
- విశ్వనాథ పంచశతి శేషాద్రి శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు)
- శ్రీగిరి శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు) ద్రాక్షారామ శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు)
- శ్రీకాళహస్తి శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు) నందమూరు శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు)
- భద్రగిరి శతకము (విశ్వనాథ మధ్యాక్కఱలు)

ఇతరములు

- కిన్నెరసాని పాటలు చిన్న కథలు (విశ్వనాథ సత్యనారాయణ)
- కోకిలమ్మ పెండ్లి ఆత్మ కథ
- పాము పాట విశ్వనాథ శారద (3 భాగాలు)

సాంప్రదాయవాది, ఛాందసుడు అనీ, "గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్" అనేవాడు అనీ విశ్వనాథ దృక్పథాన్ని విమర్శించిన అభ్యుదయ కవి శ్రీశ్రీ కూడా తెలుగు సాహిత్యంలో విశ్వనాథ యొక్క ఉత్కృష్ట స్థానానికి, ఛందస్సులేని ద్విపదతో ఒకవైపు విశ్వనాథ శైలిని నిరసిస్తూనే, నీరాజనం పట్టాడు.

## చిలకమర్తి లక్ష్మీనరసింహం

**డి.దయామణి I B. .Com (CA) ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –PIN: 5341988**

భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి ---ఈ పద్యం తెలియని వారుండరు. ఇది రాసింది చిలకమర్తివారే.

**చిలకమర్తి లక్ష్మీనరసింహం** ( సెప్టెంబరు 26, 1867 – జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణవాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు

సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకడు. *మహాకవి, కళాప్రపూర్ణ* ఈయన బిరుదులు. ఇరవైరెండేళ్ళ వయస్సు లో ఆయన రచించిన గయోపాఖ్యానం అనే నాటకం ప్రతులు లక్షకి పైబడి అమ్ముడుపోవటమనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం.

ఆయన ప్రాథమిక విద్య వీరవాసరం, నరసాపురం పట్టణాలలో సాగింది. 1889 లో రాజమండ్రి హైస్కూలులో పట్టం చేత పట్టుకొన్నాడు. 30వ ఏటనుండి రేచీకటి వ్యాధికి గురైనా ఆయన శ్రమించి తన కంటిచూపుకున్న అవరోధాన్ని అతిక్రమించి రచనలు కొనసాగించాడు. 1943 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను కళాప్రపూర్ణ పురస్కారంతో సత్కరించింది.

1946, జూన్ 17 న లక్ష్మీనరసింహం మరణించారు.

పాఠశాలలో ఉన్నపుడే పద్యాలు వ్రాయడం ప్రారంభించిన లక్ష్మీ నరసింహం ఎన్నో రచనలు చేశాడు. కీచక వధ ఆయన మొదటి నాటకం . తరువాత ద్రౌపదీ పరిణయం, గయోపాఖ్యానం, శ్రీరామ జననం, సీతా కళ్యాణం, పారిజాతాపహరణం వంటి నాటికలు రచించాడు.గయోపాఖ్యానం నాటకంలో టంగుటూరి ప్రకాశం పంతులు అర్జునుడి వేషం వేసేవాడు . ఆయన వ్రాసిన నవలలలో రామచంద్ర విజయం, హేమలత, అహల్యాబాయి, సుధా శరచ్చంద్రము ముఖ్యమైనవి .

1908లో ఒక ప్రెస్ స్థాపించాడు .1916 లో మనోరమ, పత్రిక అనే పత్రిక స్థాపించాడు. దీని ద్వారా గణపతి, రాజరత్నము, రఘుకుల చరిత్ర (కాళిదాసు రచన రఘువంశానికి అనువాదం(, సిద్ధార్థ చరిత్ర వంటివి ప్రచురించాడు.

21 అధ్యాయాల్లో రాసిన స్వీయ చరిత్రములో, ఆయన జీవిత కృషి మొత్తం వివరించబడింది. బాల్యం, నర్సాపురంలో చదువు, రాజమండ్రిలో విద్యాభ్యాసం, ఉద్యోగం. గ్రంథరచన, నాటకసమాజం, వివాహం, మండలసభల్లో పాల్గొనడం, రామమోహన పాఠశాల ఏర్పాటు, నిర్వహణ, ఉన్నతపాఠశాల ప్రారంభం, కుటుంబ సమస్యలు, కష్టాలు, టంగుటూరి ప్రకాశం ఇంగ్లండ్ యాత్ర, హితకారిణి సమాజస్థాపన, అచ్చు యంత్రాన్ని నెలకొల్పడం, భారత జాతీయ కాంగ్రెస్ సభకు హాజరవడం, పత్రికాసంపాదకత్వం, నిర్వహణ – యివన్నీ సవివరంగా రాశాడు. చిలకమర్తి ఏకసంధాగ్రాహి మాత్రమే కాదు, అద్భుతమైన జ్ఞాపకశక్తి కలిగి, స్వీయచరిత్రలో, తన జీవితకాలంలో జరిగిన ఘటనలను, సూక్ష్మాంశాలతో సహా చిత్రించాడు. చారిత్రక ఘటనలను సమతూకంతోనూ, వ్యక్తుల గూర్చి రాస్తున్నప్పుడు రాగద్వేషాల కతీతంగా, స్పష్టంగా, క్లుప్తంగా రాశాడు. నిత్యనైమిత్తకాల గూర్చి రాస్తున్నా, వాటినొక అంతర్దృష్టితో పరికించాడు.

లక్ష్మీ నరసింహం మొదటి తరం సంఘ సంస్కర్త. 1909 లో సామాజికంగా వెనుకబడిన వర్గాలకోసం ఒక పాఠశాల (రామమోహన పాఠశాల) స్థాపించారు. నిమ్నజాతుల వారి గురించి ప్రత్యేకంగా ఒక పాఠశాలను స్థాపించిన ఘనత ఆంధ్రదేశంలో చిలకమర్తి వారికి దక్కుతుంది. ఎందుకంటే అంతకు మునుపు ప్రభుత్వంచే నడుపబడుతున్న ఒకటి రెండు పాఠశాలలు తప్ప దళితుల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఎవరూ స్థాపించలేదు.

కేవలం తన పుస్తకాలనుండి వచ్చిన రాబడితోనే, తన స్వంత ధనంతో ఆ రామమోహన పాఠశాలను 13 సంవత్సరాలు నడిపి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ గా చేసారు. అంధుడైనప్పటికి చిలకమర్తి వారి దళిత జనులకు చేసిన సేవలను అప్పటి మద్రాస్ గవర్నర్ లార్డ్ పెంట్ లాండ్ ఎంతగానో ప్రశంసించారు. బ్రహ్మసమాజం, హితకారిణీ సమాజం వంటి సంస్కరణ దృక్పథం గల సంఘాల కార్యకలాపాలలో పాలు పంచుకొన్నారు. దేశమాత అనే వారపత్రిక ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వ్యాసాలు వ్రాశారు.

- ఆయన మొదటి నాటకం *కీచక వధ* 1889 జూన్ 15 రాత్రి ప్రదర్శింపబడింది.
- కలకత్తా బ్రహ్మసమాజం నాయకుడు పండిత శివానంద శాస్త్రి **లోకల్ షేక్స్పియర్** అని లక్ష్మీనరసింహాన్ని ప్రశంసించాడు.
- అనేక మార్లు ప్రదర్శింపబడిన *గయోపాఖ్యానం* నాటకం ప్రతులు లక్షకు పైగా అమ్ముడు పోయాయి. ఇప్పటికీ ఇది రికార్డు. 1894లో ఆయన వ్రాసిన *రామచంద్రవిజయం* అనే సాంఘిక నవల న్యాపతి సుబ్బారావు నిర్వహించిన పోటీలో మొదటి బహుమతి పొందింది. ఇది ఆయన ఆత్మకథ అంటారు.
- కొద్దికాలం ఆయన అష్టావధానాలు చేశాడు.
- 1897 లో వ్రాసిన పృథ్వీరాజీయం అనే గేయ సంపుటి వ్రాతప్రతి ప్రమాదవశాత్తు చిరిగి పోయింది కనుక ప్రచురణకు నోచుకోలేదు.
- మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి రాకముందే చిలకమర్తి హరిజనులకోసం ఒక పాఠశాలను ఆరంభించాడు.
- చిలకమర్తి గ్రహణ, ధారణ శక్తులు అమోఘం. వాసురాయకవి ఆయనది "**ఫొటోజెనిక్ మెమరీ**" అని వర్ణించాడు.
- ఆయన మంచి వక్త. శ్రోతలను బాగా ఆకట్టుకొనేవాడు.
- భారత జాతీయ కాంగ్రెసు కార్య కలాపాలలో ఆయన చురుకుగా పాల్గొనేవాడు.
- ఆయన రచన గణపతి నవల హాస్యరచనలలో ఎన్నదగినది.

నాటకాలు

1. కీచక వధ –1889
2. ద్రౌపదీ పరిణయం –1889–1890
3. శ్రీరామ జననం –1889–1890
4. పారిజాతాపహరణం –1889–1890
5. సీతా కళ్యాణం –1889–1890
6. గయోపాఖ్యానం –1889–1890
7. నల చరిత్రం –1892
8. ప్రసన్నయాదవం – 1906 (ప్రదర్శింపబడింది, కాని ప్రచురింపబడలేదు)
9. నవనాటకము
10. చతుర చంద్రహాసము–1922

నవలలు

1. రామచంద్ర విజయము – 1894 (ధారావాహిక)
2. హేమలత –1896 (చారిత్రిక నవల)
3. అహల్యాబాయి – 1897
4. సౌందర్య తిలక – 1898 – 1900
5. పార్వతీపరిణయము
6. గణపతి(హాస్యనవల)
7. కీచక వధ –1889
8. ద్రౌపదీ పరిణయం –1889–1890

9. శ్రీరామ జననం -1889-1890
10. పారిజాతాపహరణం -1889-1890

కవితలు పృథ్వీరాజీయము (అముద్రితం)

అనువాదాలు

1. పారిజాతాపహరణము (సంస్కృత నాటకం నుండి)
2. అభిషేక నాటకం (భాసుని సంస్కృత నాటకం నుండి)
3. స్వప్న వాసవదత్త (భాసుని సంస్కృత నాటకం నుండి)
4. మధ్యమ వ్యాయోగము (భాసుని సంస్కృత నాటకం నుండి)
5. ఋగ్వేదం (ఒక మండలం)
6. ధర్మ విజయం (పి. ఆనందాచార్యులు మహాభారత కథ ఆధారంగా ఆంగ్లంలో రచించిన నవల)
7. సుధా శరచ్చంద్రము – (బంకించంద్ర ఛటర్జీ ఆంగ్ల నవల "LAKE OF PALMS")
8. వాల్మీకి రామాయణం (కృష్ణమూర్తి అయ్యర్ రచన)
9. రఘుకుల చరిత్ర (కాళిదాసుని రఘువంశం నుంచి)

ఇతర రచనలు

1. రాజస్థాన కథావళి
2. మహాపురుషుల జీవిత చరిత్రలు
3. కృపాంభోనిధి
4. చిత్రకథాగుచ్ఛ
5. సమర్థ రామదాసు
6. భల్లాట శతకం
7. స్వీయ చరిత్రము
8. ప్రకాశములు (4 సంపుటములు)
9. భాగవత కథా మంజరి
10. రామకృష్ణ పరమహంస చరిత్ర
11. కాళిదాస చరిత్ర
12. చంద్రహాసుడు
13. సిద్ధార్థ చరిత్ర

చిలకమర్తి లక్ష్మీనరసింహం రచించిన గణపతి నవల బహుళ ప్రచారం పొందింది. ఆకాశవాణిలో శ్రవ్యనాటికగా పలుమార్లు ప్రసారమైందిచిలకమర్తి ఆశువుగా చెప్పిన . *భరతఖండంబు చక్కని పాడియావు* పద్యం స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ స్థానం పొందింది. గయోపాఖ్యానం నాటకం ప్రతులు లక్షకు పైగా అమ్ముడుపోయి ఆంధ్రదేశంలో అసంఖ్యాకమైన ప్రదర్శనలు పొందిందిఆత్మకథలోని పలుభాగాలు . విద్యార్థులకు తెలుగువాచకంలో పాఠంగా నిర్దేశించారు.

## రంగనాయకమ్మ

కె పల్లవి I.B.Com ప్రభుత్వ డిగ్రీ కళాశాల
గణపవరం, ఏలూరు జిల్లా.ఆంధ్ర ప్రదేశ్ –HN 5341988

**రంగనాయకమ్మ** సుప్రసిద్ధ మార్క్సిస్టు, స్త్రీవాద రచయిత్రి. ఈమె రచనల్లో రామాయణాన్ని మార్క్సిస్టు దృక్పథంతో విమర్శిస్తూ రాసిన రామాయణ విషవృక్షం ఒకటి. స్త్రీవాద రచయిత కావడం వల్ల 'పురుష వ్యతిరేకి'గానూ, రామాయణ విషవృక్షం రాయడం వల్ల 'బ్రాహ్మణ వ్యతిరేకి' గానూ ఈమెకి పేరు.ఆమె వ్రాసిన నవల స్వీట్ హోం.

రంగనాయకమ్మ, పశ్చిమ గోదావరి జిల్లా బొమ్మిడి గ్రామంలో 1939 లో జన్మించారు. ఈమె తాడేపల్లిగూడెంలో ఉన్నత పాఠశాలలో చదివి 1955 లో ఎస్.ఎస్.ఎల్.సీ ఉత్తీర్ణురాలైంది. ఈమె తల్లితండ్రులు ఉన్నత చదువులకొరకు దూరప్రాంతంలోని కళాశాలకు పంపించి చదివించలేని కారణంగా ఈమె విద్యాభ్యాసం అంతటితో ఆగిపోయింది.

రంగనాయకమ్మ 1958లో సాంప్రదాయకంగా పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకొన్నారు. కానీ విరుద్ధ భావాలతో కొనసాగలేక 1970లో ఆ వివాహం నుండి బయటపడ్డారు. అప్పటి నుండి తన కంటే వయసులో పది సంవత్సరాలు చిన్నవాడు, తన అభిమాని, పాఠకుడు బీ.ఆర్.బాపూజీ (అలియాస్ గాంధీ) తో కలసి నివసిస్తుంది.


తన మొదటి రచనల్లో తండ్రి ఇంటి పేరుతో 'దద్దనాల' రంగనాయకమ్మగా పాఠకులకి పరిచయం. 1958 నుంచి 1970 మధ్య కాలంలో 'ముప్పాళ' రంగనాయకమ్మగా పరిచయం. మొదటి వివాహం నుంచీ బయటపడిన తరువాత తన పేరు నుంచీ 'ముప్పాళ' తీసేసి కేవలం 'రంగనాయకమ్మ'గా పరిచయం.


ఈమె అనేక విషయాల పై అనేక విమర్శలు చేస్తుంటారు. గాంధి లాంటి పేరొందిన వ్యక్తుల్ని కూడా విమర్శించింది. వరవరరావు చేతకాని వాళ్ళని కొజ్జా వాళ్ళతో పోలుస్తూ ఒక కవిత వ్రాసినప్పుడు స్త్రీలని, కొజ్జావాళ్ళని కించపరిచే భాష వాడడం ఎందుకు తప్పో వివరిస్తూ రంగనాయకమ్మ వ్యాసం వ్రాసింది. ఆ వ్యాసం చదివి వరవరరావు వెంటనే తన తప్పుని అంగీకరించాడు. అసమానత్వం నుంచి అసమానత్వం లోకే ఈమె వ్రాసిన విమర్శనాత్మక రచనలలో ఒకటి.


- **రచనలు**
- జానకి విముక్తి
- రచయిత్రి
- బలిపీఠం
- కృష్ణవేణి
- చదువుకున్న కమల
- కల ఎందుకు
- స్వీట్ హోం
- అంధకారంలొ
- నీడతో యుద్ధం
- నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?
- పేకమేడలు
- కూలినగోడలు
- స్త్రీ
- ఇదేనాన్యాయం

ఇతర రచనలు

- రామాయణ విషవృక్షం
- ఇదండి మహాభారతం!-రచనకాలం 2014
- అసమానత్వం నుంచి అసమానత్వం లోకే
- జన సాహితితో మా విభేదాలు
- కాపిటల్ –2 (పుస్తకం)













దిగంబరకవి మహాస్వప్న


స్వీట్ హోం రంగనాయకమ్మ